/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
శనివారం
02-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 239
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM


శ్రావణ మాసం, శనివారం, తిథి : తదియ సా.08.49 వరకు, నక్షత్రం: ఉత్తరాభాద్ర, మ:12.30 వరకు, వర్జ్యం: సా.11.34-01.03 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.44-08.34 వరకు, రాహుకాలం: ఉ.09.10-10.43 వరకు




## కౌంట్‌డౌన్ మొదలు..
### నేడు నింగిలోకి ఆదిత్య ఎల్-1

సూర్యుడిపై అధ్యయనానికి సోలార్ మిషన్
అన్ని పరీక్షలు పూర్తి చేసుకుని రెడీ అయిన ఇస్రో
చంద్రయాన్ స్ఫూర్తితో మరింత ముందుకు: సోమనాథ్

వివరాలు.. 2లో




### జమిలి ఎన్నికల దిశగా
## కేంద్రం అడుగులు

ఒకే దేశం.. ఒకే ఎన్నికపై కమిటీ
మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీ
ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు ఆమోదించే అవకాశం
1967 వరకు దేశవ్యాప్తంగా లోక్ సభ, రాష్ట్రాలకు ఒకే ఎన్నిక

7



## దేశం నియంతృత్వం వైపు వెళుతోంది

ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల ఉద్దేశ్యమేంటి
మణిపూర్ తగలబడితే ఎందుకు ఏర్పాటు చేయలే
మోడీ ప్రభుత్వాన్ని నిలదీసిన మల్లికార్జున ఖర్గే

7



# భూమి లేని పేదలకు అండగా ఉంటాం..

రైతన్నను చెయ్యి పట్టుకొని నడిపిస్తున్న ప్రభుత్వం మనది
'వైయస్ఆర్ రైతు భరోసా'తో కౌలు రైతులకు సైతం పెట్టుబడి సాయం
2023-24 సీజన్‌లో తొలి విడత సాయంగా రూ.7,500 చొప్పున జమ
నేడు 1,46,324 మంది కౌలు రైతులకు రూ.109.74 కోట్ల సాయం
ఆర్బీకేల ద్వారా రైతన్నకు అండగా నిలిచాం.. ప్రతి ఎకరా ఈ-క్రాప్ నమోదు
కౌలు రైతులకు వైఎస్సార్ రైతుభరోసా నిధులు విడుదల చేసిన సీఎం జగన్




**అమరావతి, సెప్టెంబర్ 1 (మనం న్యూస్):**

దేశంలో ఎక్కడా లేని విధంగా కౌలు రైతులకు కూడా తోడుగా నిలబడే ప్రభుత్వం తమదేనని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉద్ఘాటించారు. భూమి లేని పేదలకు సైతం తమ ప్రభుత్వం ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారాయన. శుక్రవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో కౌలు రైతులకు పెట్టుబడి సాయంగా తొలి విడుత నిధుల బటన్ నొక్కి నిధుల్ని విడుదల చేశారు. దేవుడి దయతో ఇవాళ రెండు మంచి కార్యక్రమాలకు ఇక్కడి నుంచి శ్రీకారం చుడుతున్నాం. అందులో మొదటిది కౌలు రైతులకు సంబంధించి.. వారితో పాటు దేవాదయ శాఖ భూములు కౌలు చేసుకుంటున్న రైతులకు కూడా 2023-24 తొలివిడత పెట్టుబడి సాయం రూ.7,500 అందిస్తున్నాం. రెండో మంచి కార్యక్రమం.. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో

..మిగతా 2లో



### అయ్యన్న పాత్రుడు
## అరెస్ట్

విశాఖ విమానాశ్రయంలో హైడ్రామా
శ్రేణుల ఆందోళనతో స్టేషన్ బెయిల్‌పై విడుదల
పోలీసుల తీరుపై మండిపడ్డ మాజీమంత్రి
తీవ్రంగా ఖండించిన చంద్రబాబు, అచ్చెన్నాయుడు

వివరాలు.. 2లో

## చంద్రబాబుకు ఐటీ నోటీసులు




## గజ వాహనంపై శ్రీ ప్రహ్లాద రాయలు



**మంత్రాలయం, సెప్టెంబర్ 1 (మనం న్యూస్) :** శ్రీ రాఘవేంద్ర స్వామి పూర్వావతారమైన శ్రీ ప్రహ్లాద రాయలు గజ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ రాఘవేంద్ర స్వామి 352 వ సప్త రాత్రోత్సవాల సందర్భంగా, మంత్రాలయం శ్రీ మఠంలో శుక్రవారం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు నేతృత్వంలో రాత్రి ఉత్సవ మూర్తి శ్రీ ప్రహ్లాద రాయలను స్వర్ణ పల్లకి, గజ, కొయ్య, వెండి, బంగారు, నవరత్న రథోత్సవాలపై అధిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. మఠం ప్రాకారంలో అశేష భక్తుల భజనా కీర్తనలు, హర్ష ద్వనుల మధ్య ఉత్సవ మూర్తిని వైభవంగా ఊరేగించారు. అనంతరం ఉయ్యాల మంటపంలో ఊంజల సేవలు చేసి మహా మంగళారతి ఇచ్చారు.



# ఆదిత్య ఆల్ ది బెస్ట్

శ్రీహరికోట, సెప్టెంబర్ 1 (మనం న్యూస్): చంద్రయాన్3 మిషన్ విజయవంతమైన నేపథ్యంలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో మరో ప్రతిష్టాత్మక ప్రయోగానికి సన్నద్ధమైంది. అదే ఆదిత్యఎల్-1. సూర్యుడిపై పరిశోధనలు చేసేందుకు ఇస్రో ఈ మిషన్‌ని చేపట్టింది. ఆల్రెడీ దీని కౌంట్‌డౌన్ స్టార్ట్ అయ్యింది. శ్రీహరికోటలో ఉన్న సతీస్ స్పేస్ సెంటర్‌లో శుక్రవారం 12:10 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. 2వ తేదీన ఉదయం 11:50 నిమిషాలకు ఈ ఆదిత్యఎల్-1 నింగిలోకి దూసుకెళ్లనుంది. ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ మాట్లాడుతూ.. ఆదిత్య ఎల్1ని లాంచ్ చేసేందుకు మేము రెడీ అవుతున్నాం. రాకెట్, శాటిలైట్ సిద్ధంగా ఉన్నాయి. లాంచ్‌కి రిహార్సల్స్ పూర్తయ్యాయని చెప్పుకొచ్చారు. గతంలో అమెరికా, జర్మనీ, యూరోపియన్ స్పేస్ ఏజెన్సీలు సూర్యుడిపైకి ఉపగ్రహాల్ని పంపగా.. ఇప్పుడు ఆదిత్య ఎల్1తో సూర్యుడిపైకి ఉపగ్రహం పంపిన నాలుగో దేశంగా భారత్ చరిత్ర సృష్టించబోతోంది. సూర్యుడిని అధ్యయనం చేసేందుకు ఇస్రో చేపడుతున్న తొలి సోలార్ మిషన్ ఇది. కరోనాగ్రఫీ అనే పరికరం సహకారంతో సౌర వాతావరణాన్ని లోతుగా పరిశోధించనున్నారు. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ, ఆస్ట్రేలియా, ఇతర దేశాల అంతరిక్ష సంస్థల సహాయంతో ఇస్రో సంస్థ ఈ మిషన్‌ని చేపడుతోంది. ఇందులోని శాటిలైట్ బరువు 1500 కిలోల బరువు ఉంటుంది. ఆదిత్య ఎల్-1ను భూమి నుంచి 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని లాగ్రాంజ్ పాయింట్-1 (ఎల్-1) చుట్టూ ఉన్న కక్ష్యలోకి ప్రవేశపెడతారు. ఈ ఆదిత్యఎల్-1 మొత్తం ఏడు పేలోడ్లను నింగిలోకి మోసుకెళ్లనుంది. అవి.. 1.విజిబుల్ ఎమిషన్ లైన్ కొరోనాగ్రాఫ్, 2.అల్ట్రావైలెట్ ఇమేజింగ్ టెలిస్కోప్, 3. ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్‌పెరిమెంట్, 4.ఎలాస్మా అనలైజర్ ప్యాకేజ్ ఫర్ ఆదిత్య, 5. సోలార్ లోఎనర్జీ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్, 6.హైఎనర్జీ ఎల్-1 ఆర్బిటింగ్ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్, 7.మాగ్నెటోమీటర్. సూర్యగోళం నుంచి ప్రసరించే అత్యంత శక్తిమంతమైన కాంతి ప్రభావాన్ని అధ్యయనం చేసేందుకు అనువుగా వీటిని రూపొందించారు. ఈ ఏడు పేలోడ్స్ ఎలక్ట్రోమాగ్నెటిక్, మాగ్నెటిక్ ఫీల్డ్ డిటెక్టర్ల సహాయంతో.. సూర్యుడిలోని పొరలైన ఫొటోస్పియర్ (కాంతిమండలం), క్రోమోస్పియర్ (వర్ణ మండలం), వెలుపల ఉండే కరోనాను అధ్యయనం చేస్తాయి. మొత్తం నాలుగు పరికరాలు నేరుగా సూర్యుడిని అధ్యయనం చేస్తే.. మిగతా మూడు పేలోడ్స్ సమీపంలోని సౌర రేణువులు, అయస్కాంత క్షేత్రాల గురించి శోధిస్తాయి. పీఎల్ఎల్వీసీ 57 అనే వాహననౌక ఈ ఆదిత్యఎల్1ను మోసుకొని నింగిలోకి దూసుకెళ్లనుంది. 177 రోజుల పాటు ఇది ప్రయాణం చేసి, ఆ కక్ష్యలోకి చేరుకుంటుంది.

## చెంగాళ్లమ్మను దర్శించుకున్న సోమనాథ్


- ఆదిత్య ప్రయోగం విజయం కావాలని వేడుకోలు



నెల్లూరు, సెప్టెంబర్ 1 (మనం న్యూస్): సూళ్లూరుపేటలోని చెంగాలమ్మ పరమేశ్వరీ దేవి ఆలయాన్ని ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ సందర్శించారు. శుక్రవారం ఉదయం 7:30 గంటల ప్రాంతంలో ఆలయానికి చేరుకున్న ఆయన.. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం చేపట్టబోయే ఆదిత్య ఎల్1 ప్రయోగం విజయవంతం కావాలని వేడుకున్నారు. కాగా, చంద్రయాన్3 ఇచ్చిన ఊపులో భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం ఇస్రో మరో ప్రయోగానికి సిద్ధమైన విషయం తెలిసిందే. సూర్యుని రహస్యాలను ఛేదించడమే లక్ష్యంగా ఆదిత్య ఎల్1 ప్రయోగాన్ని చేపట్టబోతోంది. శనివారం ఉదయం 11.50 గంటలకు తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని షార్ కేంద్రం నుంచి ప్రయోగించనుంది. దీనికి సంబంధించిన కౌంట్‌డౌన్ ఈరోజు ప్రారంభమైంది. సరిగ్గా 24 గంటల కౌంట్‌డౌన్ తర్వాత పీఎస్ఎల్వీ సీ57 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనుంది.ఆదిత్య ఎల్1 ప్రయోగాన్ని శనివారం ఉదయం 11.20 నిమిషాల నుంచి డీడీలో ప్రత్యక్ష ప్రసారంలో చూడవచ్చు.

## చంద్రుడిపై సల్ఫర్ నిజమే

బెంగళూరు: అత్యంత విలువైన సల్ఫర్ నిల్వలు చందమామ ఉపరితలంపై ఉన్నట్లు చంద్రయాన్-3 మిషన్ ఇప్పటికే గుర్తించింది. అయితే, ఈ విషయాన్ని మరో విభిన్నమైన పరీక్ష ద్వారా రోవర్ ప్రజ్ఞాన్ మరోసారి నిర్ధారించింది. రోవర్లోని అల్ఫా పార్టికల్ ఎక్స్-రే స్పెక్ట్రోస్కోప్(ఏపీఎక్స్ఎస్) సల్ఫర్‌ను స్పష్టంగా గుర్తించిందని ఇస్రో వెల్లడించింది. అంతేకాకుండా మరికొన్ని చిన్నపాటి మూలకాలను కనిపెట్టిందని తెలియజేసింది. అయితే, చంద్రుడి మట్టిలోకి సల్ఫర్ ఎలా వచ్చిందన్నది కనిపెట్టాల్సి ఉందని పేర్కొంది. అగ్నిపర్వతం పేలడం వల్ల ఏర్పడిందా? లేక గ్రహశకలాల ద్వారా వచ్చిందా? అన్నది సైంటిస్టులు తేల్చాలని వెల్లడించింది. జాబిల్లిపై ప్రజ్ఞాన్ చక్కర్లు చందమామ దక్షిణ ధ్రువం ఉపరితలంపై రోవర్ ప్రజ్ఞాన్ చక్కర్లు కొడుతున్న వీడియోను ఇస్రో 'ఎక్స్'లో షేర్ చేసింది.



# భూమి లేని పేదలకు అండగా ఉంటాం..

(మొదటిపేజీ తరువాయి)

భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులందరికీ ఇన్‌పుట్ సబ్సిడీగా ఆ సీజన్లో జరిగిన నష్టాన్ని.. ఆ సీజన్ ముగిసేలోపే పరిహారం రైతన్నల చేతులో పెడుతున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా కౌలు రైతులకు కూడా తోడుగా నిలబడే ప్రభుత్వం బహుశా ఎక్కడా లేదేమో. ఏ వ్యవసాయ భూమి లేని నా ఎస్సీ, ఎస్టీ, బీసీలు.. ప్రతీ వాళ్లకు నా అని సంభోదిస్తూ అందరికీ అండగా నిలబడుతున్న ప్రభుత్వం ఇది. అందులో భాగంగానే కౌలు రైతులుగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ రైతులకు అండగా నిలబడుతున్నాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా అరణ్యభూములు సైతం సాగు చేసుకునే గిరిజనులకు తోడుగా ఉండే కార్యక్రమం ఇది అని సీఎం జగన్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో.. 1,46,324 మంది కౌలు రైతులకు రూ.109.74కోట్లు జమ చేస్తున్నాం. దేశంలోనే తొలిసారిగా కౌలు రైతులతో పాటు దేవదాయ, అటవీ భూములను సాగు చేస్తున్న వాస్తవ సాగుదారులకు కూడా వైఎస్సార్ రైతు భరోసా పథకాన్ని వర్తింపచేస్తోంది. పంట హక్కు సాగు పత్రాలు పొందిన వారిలో అర్హులైన.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కౌలుదారులు, అలాగే.. దేవదాయ భూములను సాగు చేస్తున్న రైతులకు సాయం పంపిణీ చేస్తోంది. 2023-24 సీజన్‌కు సంబంధించి తొలి విడత పెట్టుబడి సాయం ఇది అని తెలియజేశారు. ఇప్పటి వరకు.. 50 నెలల కాలంలో 5,38,227 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన కౌలుదారులు, 3,99,321 మంది అటవీ భూమి సాగుదారులకు (ఆర్వోఎఫ్ఆర్ పట్టాదారులు) మొత్తం రూ.1,122.85 కోట్ల పెట్టుబడి సాయం అందించింది(నేటి సాయంతో కలిపి). ఇక మొత్తంగా వైఎస్సార్ రైతు భరోసా ద్వారా అందరికీ కలిపి ఇప్పటి వరకు పథకం ద్వారా 52.57లక్షల రైతు కుటుంబాలకు రూ.31,005.04 కోట్ల మేర పెట్టుబడి సాయాన్ని నేరుగా వాళ్ల ఖాతాల్లో జమ చేయగలిగామని అందించామని సీఎం జగన్ తెలిపారు. రాష్ట్రంలో అర హెక్టారు లోపు ఉన్న రైతులు దాదాపు 60 శాతం ఉన్నారు. ఒక హెక్టారు దాకా దీన్ని తీసుకుపోతే 60శాతం కాస్తా 70శాతం పైచిలుకు దాకా పోతోంది. రూ.13,500 పెట్టుబడి సాయంగా ఇస్తున్నాం. ఈ సొమ్ము 60శాతం మంది రైతులు అందరికీ 80 శాతం పంటలకు 80 శాతం పెట్టుబడి సాయంగా అందుతోంది. దీని వల్ల వాళ్లు బయట అప్పులు చేసుకోవాల్సిన అవసరం రాదు. కరెక్టుగా మేలో రూ.7,500, అక్టోబర్‌లో రూ.4 వేలు, సంక్రాంతికి రూ.2 వేలు ఇస్తున్నాం. పంట వేసే టయానికి, కోసేటప్పుడు వాళ్ల చేతిలో డబ్బులు పడే సరికి వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడి నష్టపోకుండా వ్యవసాయం చేయగలిగే పరిస్థితి వచ్చింది. వైఎస్సార్ రైతు భరోసా పీఎం కిసాన్ అనే ఒక్క కార్యక్రమం ద్వారా రూ.13,500 అన్నది హెక్టారులోపు ఉన్న 70శాతం మంది రైతులకు ఎంతో మేలు చేస్తోంది. ఇన్పుట్సబ్సిడీకి సంబంధించి మొన్న వర్షాల వల్ల గోదావరి, భారీ వరదలు వచ్చాయి. ఈ సీజన్ ముగిసేలోగానే 4,879 హెక్టార్లలో రకరకాల పంటలు ఆగస్టులోపు నష్టపోయిన 11,373 మంది రైతులకు సబ్సిడీగా ఈరోజు రూ.11 కోట్లు వాళ్ల చేతిలో కరెక్టుగా సమయానికి పెట్టడం జరుగుతోంది. ఈ గొప్ప కార్యక్రమం ద్వారా రూ.1,977 కోట్లు ఇన్పుట్ సబ్సిడీగా ఇస్తూ రైతు నష్టపోకుండా చేయి పట్టుకొని నడిపించే కార్యక్రమం చేశాం. దాంతోపాటు ఇప్పటికే 38 కోట్లు ఫ్లడ్ రిలీఫ్లో భాగంగా వాళ్లందరికీ సాయం చేశాం. వరదల వల్ల నష్టపోయిన రైతన్నలకు నారుమడులు, నాట్లు వేసిన పొలాల రైతులందరికీ వెనువెంటనే వారిని ఆదుకుంటున్నాం. పంటలు వేసుకొనేందుకు 80శాతం రాయితీతో వరి విత్తనాలు ఆర్బీకేల ద్వారా ఇప్పటికే సరఫరా చేసి తోడుగా నిలబడగలిగాం. రైతుల పక్షపాత ప్రభుత్వంగా ఈ 50 నెలల కాలంలోనే ఎలాంటి విప్లవాత్మక మార్పులు మన రాష్ట్రంలో చూడగలిగాం. కళ్ల ఎదుటనే కనిపించే కొన్ని విషయాలు మీ అందరికీ అర్థమయ్యేట్లుగా చెప్పదలచుకున్నా. ఇంతకుముందు ఎప్పుడూ జరగని విధంగా ప్రతి గ్రామంలోనూ ఆర్బీకే వ్యవస్థ మన కళ్లెదుటే కనిపిస్తోంది. గ్రామ స్థాయిలో సచివాలయం, పక్కనే 10,778 ఆర్బీకేలు ఏర్పాటయ్యాయి. అక్కడే అగ్రికల్చరల్ గ్రాడ్యుయేట్ ఉంటారు. సహాయ సహకారాలు అందిస్తూ, చేయి పట్టుకొని నడిపిస్తున్నారు. బ్యాంకింగ్ సేవలు, కియోస్క్ అక్కడే ఉంది. కల్తీ లేని విత్తనాలు, ఎరువులు సరఫరా చేసే గొప్ప వ్యవస్థ. ఈక్రాప్ వ్యవస్థ అమలవుతోంది. ఏ పంట ఎవరు వేశారనే ఫిజికల్ డిజిటల్ అక్నాలెడ్జ్మెంట్ తెస్తున్నాం. సోషల్ ఆడిట్లో డిస్ప్లే అవుతోంది. మంచి జరగకుంటే ఎలా కంప్లయింట్ చేయాలనేది అక్కడే రాసుంది. వెంటనే రీ వెరిఫై చేసి నష్టం జరగకుండా చేసే కార్యక్రమం జరుగుతోంది. ఆర్బీకేలో కనీస గిట్టుబాటు ధర డిస్ప్లే చేసి తక్కువ ధరకు పడిపోతే ఆర్బీకేలు ఇంటర్ఫియర్ అయ్యి రైతుకు సాయంగా పంట కొనుగోలు చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు అయితే ఎంఎస్పీ రాని పరిస్థితి నుంచి ఎంఎస్పీ ఇవ్వడమే కాకుండా, గన్నీ బ్యాగ్స్, లేబర్ ట్రాన్స్‌పోర్టు ఖర్చు ఎకరాకు రూ.10 వేల చొప్పున అదనంగా రైతుల చేతుల్లోకి అందుబాటులోకి వస్తోంది. పంట నష్టపోయిన అదే సీజన్లో ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చే అడుగులు నాలుగేళ్లలో పడ్డాయి. ఏ పంట వేసినా ఈ క్రాప్, ఇన్సూరెన్స్ నమోదవుతోంది. రైతులు కట్టాల్సింది కూడా రాష్ట్ర ప్రభుత్వమే కడుతోంది.



రైతులకు ఉచిత పంటల బీమా 9 గంటల పాటు పగటిపూటే ఇచ్చే కార్యక్రమం జరుగుతోంది. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత పగటిపూటే 9 గంటలు కరెంటు ఇవ్వాలంటే రూ.1,700 కోట్లు పెట్టి ఫీడర్లు అప్‌గ్రేడ్ చేయాలని డిపార్ట్‌మెంట్ చెబితే ఆ డబ్బు పెట్టి ఫీడర్లను అప్‌గ్రేడ్ చేసి పగటిపూటే కరెంటు ఇస్తున్నాం.. ఇవన్నీ మన కళ్ల ఎదుటే కనిపిస్తున్నాయి. రైతుకు సాగు ఒక్కటే కాకుండా అదనపు ఆదాయం రావాలంటే వ్యవసాయం ఒక్కటే కాకుండా గేదెలు, ఆవులు కూడా రైతులకు తోడుగా ఉండాలి. వాటిలోంచి వచ్చే ఆదాయం మెరుగ్గా ఉండాలని, సహకార రంగంలో గొప్ప మార్పు తెస్తూ అమూల్‌ను తీసుకొచ్చాం. ఏకంగా 8 సార్లు అమూల్ వచ్చిన తర్వాత రేటు పెరిగింది. లీటరు గేదె పాలు రూ.22, ఆవు పాలు లీటరుకు రూ.11 పెరిగిందన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయం, మార్కెటింగ్, సహకార, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, ఏపి అగ్రికల్చర్ మిషన్ వైస్ ఛైర్మన్ ఎంవియస్ నాగిరెడ్డి, ఉద్యానవనశాఖ సలహాదారు పి.శివప్రసాద్‌రెడ్డి, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, ఇంధనశాఖ స్పెషల్ సీఎస్ కె.విజయానంద్, వ్యవసాయశాఖ స్పెషల్ సీఎస్ గోపాలకృష్ణ ద్వివేది, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి (హెచ్‌ఆర్) చిరంజీవి చౌదరి, మత్స్యశాఖ కమిషనర్ కె.కన్నబాబు, వ్యవసాయశాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్ హరికిరణ్, ఉద్యానవనశాఖ కమిషనర్ డాక్టర్ ఎస్ఎస్‌శ్రీధర్, ఏపీ విత్తనాభివృద్ధిసంస్థ వీసీ అండ్ ఎండీ డాక్టర్ గెడ్డం శేఖర్‌బాబు, పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ డాక్టర్ ఆర్ అమరేంద్ర కుమార్, ఏఎన్‌జిఆర్ఏయూ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఎల్.ప్రశాంతి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అయ్యన్న పాత్రుడు అరెస్ట్

విశాఖపట్టణం, సెప్టెంబర్ 1 (మనం న్యూస్): విశాఖ ఎయిర్‌పోర్టులో టీడీపీ నేత అయ్యన్నపాత్రుడిని అరెస్ట్ చేసిన పోలీసులు ఆపై విడిచిపెట్టారు. అరెస్టుపై అయ్యన్న మాట్లాడుతూ.. విశాఖ ఎయిర్‌పోర్టుకు రాగానే హనుమాన్ జంక్షన్ నుంచి వచ్చిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్నారు. ఇటీవల గన్నవరం సమావేశంలో మాట్లాడిన తీరుకు అదుపులోకి తీసుకుంటున్నామని పోలీసులు చెప్పి విశాఖ నుంచి తాళ్లపాలెం వరకు తీసుకువచ్చారన్నారు. పైనుంచి పోలీసులకు ఫోన్ రావడంతో 41 నోటీస్ ఇచ్చి పది రోజులలో వచ్చి వివరణ ఇవ్వాలని చెప్పి వదిలేశారని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న దోపిడీ కోసం పోరాటం చేస్తున్నామన్నారు. పోలీసులు ఎప్పుడు రమ్మన్నా వచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. పోలీసులు అరెస్టు చేసుకుంటారా చేసుకోండి.. కొడతారా కొట్టండి.. చంపేస్తారా చంపేయండి రాష్ట్రం కోసం చనిపోయేందుకు సిద్ధంగా ఉన్నామని అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలు చేశారు. లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారన్న కేసులో మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడిని పోలీసులు అరెస్టు చేశారు. కృష్ణా జిల్లా పోలీసులు ఆయన్ని విశాఖ ఎయిర్‌పోర్టులో అదుపులోకి తీసుకున్నారు. గన్నవరంలో జరిగిన బహిరంగ సభలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారన్న కారణంతో టీడీపీ సీనియర్ లీడర్, మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడిని పోలీసులు అరెస్టు చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చేస్తున్న పాదయాత్రలో భాగంగా ఈ మధ్య గన్నవరంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో సీఎం, మంత్రులు, ఇతర వైసీపీ లీడర్లపై అయన్న దూషించారని కేసులు రిజిస్టర్ అయ్యింది. అయ్యన్నపాత్రుడు, బుద్ధవెంకన్న సహా పలువురు నేతలపై కేసులు నమోదయ్యాయి. వీటిని దర్యాప్తు చేస్తున్న కృష్ణాజిల్లా పోలీసులు ఈ ఉదయం అయన్నపాత్రుడిని అరెస్టు చేశారు. ఢిల్లీ నుంచి విమానంలో విశాఖ వచ్చిన ఆయన్ని ఎయిర్‌పోర్టులోనే అరెస్టు చేశారు. అనంతరం స్థానిక పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారు. అయితే అక్కడ స్టేషన్ బెయిల్‌పై అయ్యన్న విడుదలయ్యారు. మాజీ మంత్రి పేర్ని నాని ఫిర్యాదుతో అయ్యన్నపై కేసు నమోదు చేశారు పోలీసులు. అరెస్టు అయిన కాసేపటికే 41వన్ ఏ నోటీసు ఇచ్చి తాళ్లపాలెం ఎలమంచిలి హైవేలో పోలీసులు వదిలి పెట్టారు. టీడీ పీ శ్రేణులు అడ్డుకోవడంతోనే పోలీసులు నోటీసులు ఇచ్చిన అనకాపల్లి టోల్ ప్లాజా వద్ద విడిచి పెట్టారని ప్రచారం జరుగుతోంది. అయ్యన్న పాత్రుడి అరెస్టును టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఖండించారు. ప్రజాస్వామ్య మూలాలను ధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు. కక్షతో రగిలిపోతున్నారని ఆరోపించారు. బహిరంగ సభలో అయ్యన్న పాత్రుడు చేసిన కామెంట్స్‌లో తప్పేముందని ప్రశ్నించారు. అధికార పార్టీ ఏం చేసినా కేసులు పెట్టకుండా కేవలం ప్రతిపక్షాలపైనే కేసులు పెట్టడం ఏంటని నిలదీశారు. రోజూ టీడీపీ లీడర్లపై చంద్రబాబు, లోకేష్‌పై వైసీపీ నేతలు చేస్తున్న కామెంట్స్ సంగతి ఏంటని క్వశ్చన్ చేశారు. ప్రశ్నించే వాళ్లను అరెస్టులు చేస్తే మిగతా వాళ్లు నోరు ఎత్తరని అనుకుంటున్నారని కానీ ఇలాంటి తాటాకు చప్పుళ్లకు తాము భయప డబోమన్నారు. ఇదిలావుంటే అయ్యన్నపై పోలీసుల తీరును చంద్రబాబు తీవ్రంగా ఖండించారు.

## చంద్రబాబుకు ఐటీ నోటీసులు

అమరావతి, సెప్టెంబర్ 1 (మనం న్యూస్): మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబుకి ఆదాయ పన్ను శాఖ(ఐటీ) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అమరావతి కాంట్రాక్టర్లు అయిన షాపూర్జీ పల్లోంజీ (ఎస్‌పిసిఎల్), ఎల్ అండ్ టి సంస్థల నుంచి సబ్ కాంట్రాక్టుల ద్వారా చంద్రబాబుకు 118 కోట్ల రూపాయాలు ముడుపులు ముట్టినట్టు ఆరోపణలు ఉన్నాయి. అయితే, ఈ క్రమంలో షోకాజ్ నోటీసులపై చంద్రబాబు అభ్యంతరాలను ఐటీ శాఖ తిరస్కరించినట్లు సమాచారం అందుతోంది.. బోగస్ సబ్ కాంట్రాక్టు సంస్థల ద్వారా చంద్రబాబు ముడుపులు పొందినట్లు ప్రాథమిక ఆధారాలు సేకరించిన ట్టు ఆదాయ పన్ను శాఖ అధికారులు చెబుతున్నారు. మనోజ్ వాసు దేవ్ పార్థసాని నివాసాల్లో తనిఖీల సమయంలో అసలు విషయం బయటపడిందని.. బోగస్ కాంట్రాక్టులు, వర్క్ ఆర్డర్ల ద్వారా నగదు స్వాహా చేసినట్లు మనోజ్ వాసుదేవ్ (ఎంవీపీ) ఒప్పుకున్నారని తెలుస్తోంది. ఇక, చంద్రబాబు అభ్యంతరాలను తిరస్కరించిన తర్వాత.. ఆగస్టు 4వ తేదీనే హైదరాబాద్ ఐటీ సెంట్రల్ సర్కిల్ కార్యాలయం సెక్షన్ 153ఇ కింద ఈ నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. సంస్థల నుంచి వచ్చిన రూ.118 కోట్ల మొత్తాన్ని బహిర్గతం కాని ఆదాయంగా పరిగణించడం, చట్టం ప్రకారం ప్రాసెస్ చేయబడుతుందనే అంశాలను నోటీసుల్లో ప్రస్తావించింది ఐటీ శాఖ. షాపూర్జీ పల్లోంజీ (ఎస్‌పిసిఎల్), ఎల్ అండ్ టి సంస్థల నుంచి సబ్ కాంట్రాక్టుల ద్వారా ముడుపులు ముట్టాయని.. ఫోనిక్స్ ఇన్‌ఫ్రా పార్ ట్రేడింగ్ అనే సబ్ కాంట్రాక్టు సంస్థ ద్వారా నగదు మళ్లింపు జరిగినట్లు తేలిందంటున్నారు. 2016లో చంద్రబాబు పీఏ శ్రీనివాస్ ద్వారా టచ్లోకి వెళ్లాడట మనోజ్ వాసుదేవ్. శ్రీనివాస్ ద్వారానే సబ్ కాంట్రాక్టుల సంస్థల నుంచి చంద్రబాబు ముడుపులు అందుకున్నారని అభియోగాలున్నాయి.. ఇక, చంద్రబాబుకు ఐటీ శాఖ నోటీసుల విషయాన్ని.. ఓ జాతీయ పత్రిక బయటపెట్టింది. అయితే, చంద్రబాబుకు ఐటీ శాఖ నోటీసుల వ్యవహారం ఇప్పుడు కలకలం రేగుతోంది.. దీనిపై టీడీపీ లేదా చంద్రబాబు కార్యాలయం స్పందించాల్సి ఉంది.

## ప్రభుత్వ చర్యలు భేష్..

- సీఎం జగన్‌కు యూనిసెఫ్ టీమ్ అభినందన



అమరావతి, సెప్టెంబర్ 1 (మనం న్యూస్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డిని యూనిసెఫ్ ఫీల్ ఆఫీస్ చీఫ్ జెలలీమ్ బి.టఫ్పెస్సె క్యాంపు కార్యాయంలో కలిశారు. ఈ సందర్భంగా గ్రామ, వార్డు సచివాలయాలకు అనుసంధానంగా పనిచేసేందుకు యూనిసెఫ్ ఫీల్ ఆఫీస్ చీఫ్ సంసిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. అయితే.. వైద్య, ఆరోగ్యం రంగంలోని వివిధ స్థాయిల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. ఫ్యామిలీ ఫిజీషియన్, ఆశా, అంగన్వాడీ వర్కర్స్, ఏఎన్ఎంలు, హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్ వంటి వివిధ స్థాయిల్లో ప్రభుత్వానికి అవసరమైన విధంగా తోడ్పాటు ఇచ్చేందుకు యూనిసెఫ్ ముందుకొచ్చినట్టు స్పష్టం చేశారు. ఈ క్రమంలో వివిధ రంగాల్లో ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై యూనిసెఫ్ బృందంతో సీఎం జగన్ చర్చించారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో ప్రభుత్వం ముందుకెళ్తున్న తీరును ముఖ్యమంత్రి జగన్ వారికి వివరించారు. దీంతో, ప్రభుత్వ నిర్ణయాలను వారు అభినందించారు. ఇక, చిన్నారుల ఆరోగ్యానికి సంబంధించి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, వారికి అందజేస్తున్న పౌష్టికాహారం, యాక్షన్ ప్లాన్, మహిళా రక్షణ, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పర్యవేక్షణ, మహిళా పోలీసుల ద్వారా మహిళలు, చిన్నారులపై జరిగే అఘాయిత్యాలను అరికట్టడం వంటి కీలక అంశాలపై ప్రభుత్వానికి అవసరమైన సాయాన్ని యూనిసెఫ్ అందిస్తామని తెలిపారు. కాగా, ఆరోగ్య సురక్ష పేరుతో త్వరలోనే ఒక కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్టు యూనిసెఫ్ ప్రతినిధులకు సీఎం జగన్ తెలిపారు.

## అవినీతికి ప్యాంట్ షర్ట్ వేస్తే చంద్రబాబు : అమర్‌నాథ్

అమరావతి, సెప్టెంబర్ 1 (మనం న్యూస్): టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిపై మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతికి ప్యాంట్ షర్ట్ వేస్తే చంద్రబాబు లాగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. చేసిన తప్పులకు శేష జీవితంలో చంద్రబాబు ఫలితం అనుభవించక తప్పదు అని ఆయన విమర్శించారు. అవినీతి వ్యవహారాల్లో కాపాడమని కాళ్ళు మొక్కడానికే చంద్రబాబు ఢిల్లీ యాత్ర మొదలు పెట్టాడు అని మంత్రి అన్నారు. వంద రూపాయలు నాణెం విడుదలలో చంద్రబాబు కూర్చున్న సీటే ఆయన స్థాయిని చెప్పేసింది అని గుడివాడ అమర్నాథ్ అన్నారు. హెరిటేజ్ వ్యాపారం వల్లే లక్షల కోట్లు ఎలా సంపాదించగలిగారో చంద్రబాబు నాయుడు ప్రజలకు చెప్పాలి అని మంత్రి గుడివాడ అమర్నాథ్ డిమాండ్ చేశారు. చంద్రబాబు పిండింది అవుపాలో గేదే పాలో కాదు రాష్ట్ర ఖాజానాను.. కాంట్రాక్టులు, సబ్ కాంట్రాక్టుల రూపంలో కోట్లు కొల్లగొట్టారు అంటూ ఆయన విమర్శలు సంధించారు. ఐటీ నోటీసులపై చంద్రబాబు స్పందించాలి.. ఆయన పీఏ శ్రీనివాసే మొత్తం చిట్టా బయట పెట్టాడు అని మంత్రి అమర్నాథ్ అన్నారు.



## నేడు వైఎస్ వర్ధంతి.. ఇడుపులపాయకు సీఎం జగన్

అమరావతి, సెప్టెంబర్ 1 (మనం న్యూస్): వైఎస్ఆర్ జిల్లాలో సీఎం వైఎస్ జగన్ శనివారం పర్యటించనున్నారు. ఉదయం 9 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి ఇడుపులపాయ చేరుకుంటారు. అక్కడ దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్ ఘాట్ వద్ద జరిగే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని నివాళులు అర్పిస్తారు. ఆ తర్వాత వైఎస్సార్ ఎస్టేట్‌లోని గెస్ట్‌హౌస్‌కు చేరుకుంటారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి మధ్యాహ్నం తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

## వివేకా విచారణ 22కు వాయిదా

హైదరాబాద్, సెప్టెంబర్ 1 (మనం న్యూస్): మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణను సీబీఐ కోర్టు ఈనెల 22కు వాయిదా వేసింది. హైదరాబాద్ సీబీఐ కోర్టులో జరుగుతున్న విచారణలో 8 మంది నిందితుల తరుపున వాదిస్తున్న న్యాయవాదులు తమకు సీబీఐ వేసిన అనుబంధ అభియోగ పత్రాలు ఇవ్వాలని కోర్టును కోరారు. అయితే 20వేల పేజీల హార్డ్ కాపీలు ఇవ్వడం కష్టమవుతుందని డిజిటల్ కాపీలు ఇస్తామని సీబీఐ తరపు న్యాయవాది వెల్లడించారు. తమకు జిరాక్స్ కాపీలు ఇవ్వాలని నిందితుల తరుపు నాయ్యవాదులు విజ్ఞప్తి చేశారు. గతంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సాఫ్ట్‌కాపీ రూపంలో ఇస్తామన్న సీబీఐ కోర్టు స్పష్టం చేసింది.

## 'ఒకే దేశం- ఒకే ఎన్నిక'కు జనసేన మద్దతు

- నాదెండ్ల మనోహర్



మంగళగిరి: ఒకే దేశం- ఒకే ఎన్నిక విధానానికి తమ పార్టీ మద్దతిస్తోందని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడతూ.. ఈ అంశంపై భాజపా పెద్దలు పవన్ కల్యాణ్తో ఇప్పటికే చర్చించారన్నారు. దీనిపై మరింత లోతైన చర్చ జరగాలని అభిప్రాయపడ్డారు. ఈ విధానంతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని చెప్పిన మనోహర్.. ఎన్నికల సమయంలో తమ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈనెల 2న పవన్ పుట్టిన రోజును పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఐదు సేవా కార్యాక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. పార్టీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం, భవన నిర్మాణ కార్మికులతో కలసి సహపంక్తి భోజనం, రెల్లి కాలనీ వాసుల మధ్య పుట్టిన రోజు వేడుకలు, ఎస్సీ బాలుర వసతి గృహాలలో పెన్నులు, నోట్ బుక్స్ పంపిణీ, ప్రభుత్వ సహాయం అందని విభిన్న ప్రతిభావంతులను దత్తత తీసుకొని వారిని ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతున్నామన్నారు.

## జర్నలిస్టు పిల్లలకు ఫీజుల్లో 60 శాతం రాయితీ కల్పించాలి

- ఇన్చార్జి కలెక్టర్‌కి ఏపీజేఎఫ్ వినతి




కర్నూలు, సెప్టెంబర్ 01, మనం న్యూస్ : జిల్లాలోని ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకి ఫీజుల్లో 60 శాతం రాయితీ కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కర్నూలు జిల్లాలో వివిధ ప్రింట్/ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో జర్నలిస్టులుగా విధులు నిర్వర్తిస్తున్న వారి పిల్లలకి ప్రైవేట్ విద్యా సంస్థల్లో 60 శాతం రాయితీ కల్పించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్యకు వినతి పత్రం అందజేశారు. ఏపీజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామకష్ణ, సాయికుమార్ నాయుడు, ఫోటోగ్రాఫర్స్, అసోసియేషన్ అధ్యక్షుడు రామస్వామి, శ్రీనాథ్ రెడ్డి, డిఎస్ ప్రసాదరావు, ఉరుకుందు, నంద కిషోర్ ఆధ్వర్యంలో జర్నలిస్టు బందం జేసిన కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు రామకష్ణ, సాయికుమార్ మాట్లాడుతూ అనేక మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు చాలీ చాలని వేతనాలతో జీవనోపాధి సాగిస్తున్న విషయాన్ని ఇన్చార్జి కలెక్టర్ దష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో తమ పిల్లలకు మంచి విద్యను అందించేందుకు అవస్థలు పడుతున్న విషయాన్ని దష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టుల పరిస్థితులను దష్టిలో ఉంచుకుని, జిల్లాలోని పలు ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో పదవ తరగతి వరకు ఫీజు మొత్తాల్లో 60 శాతం రాయితీ ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల పిల్లలకు మంచి విద్యను అందించేలా ఆయా యాజమాన్యాలకు తమరు ఆదేశాలను జారీ చేయాల్సిందిగా కోరారు. ఇప్పటికే రాష్ట్రంలోనీ పలు జిల్లాల్లో ఈ అవకాశం జర్నలిస్టుల పిల్లలకు అందుబాటులో ఉంది. మన జిల్లాలో సైతం కొన్ని యాజమాన్యాలు 60 శాతం రాయితీతో విద్యను అందిస్తున్నాయి. అయితే కొన్ని యాజమాన్యాలు అందుకు విముఖత వ్యక్తం చేస్తున్నాయి. కావున ఈ విషయంలో శ్రద్ధ వహించి, జర్నలిస్టుల పిల్లలకు తగిన న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నాము.

## మెగాలోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

- జిల్లా జడ్జి శ్రీనివాస రావు



పత్తికొండ, సెప్టెంబర్1, మనం న్యూస్: రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 9వ తేదీన నిర్వహిస్తున్న మెగాలోక్ అదాలత్ ను జయప్రదం చేయాలని జిల్లా జడ్జి శ్రీనివాస రావు కోరారు.శుక్రవారం స్థానిక కోర్టు ఆవ రణంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా జడ్జి మాట్లాడుతూ రాజీ మార్గమే రాజ మార్గం అన్నారు.కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు లోక్ అదాలత్ నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. వీలైనంత ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా న్యాయవాదులు,పో లీస్ అధికారులు కషి చేయాలని కోరారు ఈ సమావేశంలో లోక్ అదాలత్ జిల్లా సెక్రె టరీ నాగ శ్రీనివాసరావు,పత్తికొండ జూనియ ర్ సివిల్ జడ్జి దివ్య, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ లక్ష్మన్న,ఏపీపీ వెంకటేశ్వర్లు, డీఎస్పీ శ్రీనివా సరెడ్డి,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కష్ణయ్య, ప్రధాన కార్యదర్శి రంగస్వామి,న్యా యవాదులు, పోలీస్ అధికారులు,కోర్టు సి బ్బంది తది తరులు పాల్గొన్నారు.

## అర్హులకు నూతన పింఛన్లు పంపిణీ



గోనెగండ్ల, సెప్టెంబర్ 1, (మనం న్యూస్): మండల కేంద్రమైన గోనెగండ్ల లోని స్థానిక మేజర్ పంచాయతీ గ్రామ సచివాలయం నందు నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మండల యూత్ అధ్యక్షులు బందనవాజ్, మేజ మేజర్ పంచాయతీ గ్రామ సర్పంచ్ హైమావతి, ఇన్చార్జి ఎంపీడీవో నాగేష్, పంచాయతీ కార్యదర్శి రంగనాయకులు లు అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ మండల యూత్ అధ్యక్షులు బందనవాజ్ మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో మండల స్థాయిలో గ్రామస్థాయిలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పెన్షన్ అందే విధంగా వాలంటీర్ల ద్వారా గుర్తించి వారికి పెన్షన్లు అందించడం జరుగుతుందని, గోనెగండ్ల గ్రామపంచాయతీ పరిధిలో అర్హులైన వద్ధులు, వితంతువులు, వికలాంగులకు 97 మందికి నూతన పెన్షన్లు మంజూరయ్యాయని అన్నారు. అలాగే ఈ రోజు వద్ధులు, వితంతువులు, వికలాంగులు వంటి వివిధ రకాల పెన్షన్లు ఒకటవ తేదీ రాగానే వాలంటీర్ ద్వారా ఇంటి తలుపు తట్టి పెన్షన్ అందిస్తున్న ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. అనంతరం ఇన్చార్జ్ ఎంపిడిఓ నాగేష్ మాట్లాడుతూ మండలంలో అర్హులైన వితంతువులు వికలాంగులు వద్ధులకు 395 పెన్షన్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది సతీష్, సచివాలయ సిబ్బంది. వైసిపి నాయకులు మాబు వలి, ఉస్మాన్, కాంట్రాక్టర్ కౌలుట్లయ్య, ఎంపీటీసీ రఫీ, కడపల వెం కటేష్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్‌సిపితోనే నగర అభివృద్ధి

కల్లూరు, సెప్టెంబర్ 01, మనం న్యూస్: వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివద్ధి సాధ్యమవుతుందని వైయస్ఆర్ సిపి జిల్లాల అధ్యక్షులు మేయర్ బీ.వై. రామయ్య, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం 28వ వార్డు దూపాడులో రూ.60 లక్షలతో సిసి రోడ్డు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి మేయర్, ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైసిపి మహిళా విభాగం జోనల్ ఇంచార్జ్ గాజుల శ్వేతరెడ్డి, కార్పొరేటర్లు నారాయణ రెడ్డి, లక్ష్మిరెడ్డి, లక్ష్మికాంత రెడ్డి, కల్లూరు సింగిల్ విండో ప్రెసిడెంట్ శివశంకర్ రెడ్డి, డిఈఈ గోపాల కష్ణ, ఏఈ భానుప్రతాప్, నాయకులు అక్కిమి హనుమంత్ రెడ్డి, తిరుపాలు, ఆల ప్రభాకర్ రెడ్డి, కెవి రమణ రెడ్డి, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల రైతుకు ప్రభుత్వం ప్రోత్సాహం

- మంత్రి గుమ్మనూరు జయరాం
- మంత్రి చేతుల మీదుగా మార్కెట్ ప్రారంభం
- రైతులతో మాట్లాడిన మంత్రి జయరాం



ఆస్పరి, సెప్టెంబర్ 01, మనం న్యూస్ : రైతు బాంధవుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూరగాయల సాగు రైతులకు ఎంతో ప్రోత్సాహం కల్పిస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం తెలిపారు. శుక్రవారం మండల కేంద్రం ఆస్పరిలో జిల్లా కేడీసీసీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, కూరగాయల మార్కెట్ నూతన కాంట్రాక్టర్ బొల్లూరు అంజనేయులు ఆధ్వర్యంలో సాగే కూరగాయల మార్కెట్ ను మంత్రి గుమ్మనూరు జయరాం, దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, వైకాపా ఆలూరు తాలూకా ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి లు వినాయకుడి చిత్రపటానికి పూలమాలలు



వేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం మార్కెట్ కు రైతులు తీసుకువచ్చిన వచ్చిన క్యాబేజీ, పచ్చి మిరపకాయలు, చోలేకాయలు, వంకాయలు, బీట్రూట్, టమోటా తదితర కూరగాయల దిగుబడులను పరిశీలించి రైతులను పంటల ధరలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రామీణప్రాంత రైతులు కూడా కూరగాయల సాగుపై మక్కువ చూపుతున్నారని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందేలా పంటలు పండిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూరగాయలు సాగు చేసేందుకు రాయితీలు ఇవ్వడంతో అన్నివర్గాల రైతులు ప్రత్యేకంగా దష్టి సారించారు. అన్ని కాలాల్లో కూరగాయలకు మంచి డిమాండ్ ఉండడం కూడా రైతులకు కలిసివస్తున్నారు. నాణ్యమైన దిగుబడులకు మార్కెట్లో ధర తప్పనిసరిగా లభిస్తుందని, రైతులు కూడా ఆదిశగా మంచి దిగుబడులను మార్కెట్ కు తీసుకువస్తే గిట్టుబాటు వస్తుందన్నారు. రైతులకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాంభీమ్ నాయుడు, మూలింటి శేఖర్, రంగన్న, ఉప సర్పంచ్ నరసప్ప, గోవిందు, ఉలితప్ప, వ్యాపారస్తులు భాస్కర్, రమేష్, సలీం, బిల్లేకల్లు, శీను, సోమశేఖర్, నాగేంద్ర, దబ్బుల వెంకి తదితరులు పాల్గొన్నారు.


## బస్సు యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయండి



పత్తికొండ, సెప్టెంబరు 1 మనం న్యూస్ : రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అం టూ ఆగస్టు17తేదీన విశాఖ నుండి బయ లుదేరిన సిపిఐ బస్సు యాత్ర సెప్టెంబర్ 2 న పత్తికొండలో సాయంత్రం 3:30 స్థానిక తేరుబజార్ నుండి ప్రజా ప్రదర్శన,నాలుగు గంటలకు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సర్కిల్ కూడలిలో భారీ బహిరంగ సభను జయప్ర దం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి రాజా సాహెబ్ అన్నారు శుక్రవారం స్థానిక చదువుల రామయ్య భవనం నందు విలేక రుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ స భ్యులు ఎం,నబిరసూల్ ,డి రాజా సాహెబ్ సిపిఐ సీనియర్ నాయకులు భీమ్ లింగప్ప లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల ప్ర జలకు వివరిస్తూ రాష్ట్రాన్ని రక్షించండి దేశా న్ని కాపాడండి అంటూ ప్రజలను చైతన్యం చేస్తూ ప్రధానంగా కర్నూలు జిల్లాలో ప్రాజె క్టులకు నిధులు కేటాయించ కుండగా జిల్లాకు తీరని అన్యాయం చేస్తున్నారని పత్తికొం డ నియోజకవర్గం హంద్రీనీవా ద్వారా చెరు వులకు నీళ్లు మళ్లీస్తామని పంట కాలువలు పూర్తి చేసి సాగునీరు గ్రామాలు తాగునీరు ఇస్తామని గత ప్రభుత్వం ఉన్న పాలకులు చెప్పి మోసం చేశారని వైఎస్ఆర్ పార్టీ అధి కారంలోకి వస్తే చెరువులకు నీళ్లు మళ్లీస్తా మని పందికొన రిజర్వాయర్ క్రింద ఉన్న కుడి, ఎడమ కాలువ,పనులు పూర్తి చేసి పంట పొలాలు నీళ్లు ఇస్తామని ఎడమ కాలను పొడిగిస్తామని టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని బాలికల బీసీ హాస్టల్ ఏర్పాటు చేస్తామని పాలిటెక్నిక్ కాలేజ్ ఏ ర్పాటు చేస్తామని అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్ ప్రభుత్వం నేటికి ఒక చెరువుకు నీళ్లు ఇవ్వకపోవడం దురదష్టకరం ఈ ప్రాంతానికి వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఒకటి కూడా తీసుకు రాలేదని పత్తికొండ ప్రాంతం వర్షాలు లేక పం టలు పండక ఎడారిగా మారుతున్న ఎమ్మె ల్యేలు,ఎంపీలు అసెంబ్లీలో ఈ ప్రాంత అభి వద్ధికి ప్రాజెక్టులు పూర్తి చేయడానికి ఏమా త్రంచొర తీసుకోలేదని పాలకుల నిర్లక్ష్యా నికీ పత్తికొండకు తీరని అన్యాయం చేస్తు న్నారని పత్తికొండ ప్రాంతం అభివద్ధి చెందాలంటే హంద్రీనీవా ద్వారా పంట పొలాలకు నీళ్లు ఇవ్వాలని టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి ఉద్యోగ ఉపాధి కల్పించాలని చెరువులకు నీళ్లు మళ్ళించాలని వివిధ డి మాండ్లను సాధన కోసం నేడు పత్తికొండలో జరిగే ప్రజా ప్రదర్శన భారీ బహిరంగ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కె రామకష్ణ సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు సిపిఐ రాష్ట్ర కా ర్యదర్శి పి రామచంద్రయ్య సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఓబులేష్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య,రాష్ట్ర పార్టీ నాయకులు ప్రజానాట్య మండలి నా యకులు తదితరులు పాల్గొంటున్నారు రేపు జరిగే భారీ బహిరంగ సభకు రైతులు వ్యవ సాయ కూలీలు వ్యాపారస్తులు ఉద్యోగ ఉపాధ్యాయులు కార్మికులు విద్యార్థులు యు వకులు మేధావులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయల్సిందిగా వా రు కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్ సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు సిపిఐ జిల్లా సమస్యలు తిమ్మయ్య కారన్న తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 15వ తేది నాటికి ఈ క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలి

- జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య



కర్నూలు, సెప్టెంబర్ 01, మనం న్యూస్: సెప్టెంబర్ 15 వ తేది నాటికి ఈ క్రాప్ బుకింగ్ పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికా రులను జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ఆదేశించారు. శుక్రవారం జిల్లా ఇంచార్జి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులతో జిల్లా ఇంచార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఈ క్రాప్ బుకింగ్ కి సంబంధించి ఆదోని, కోసిగి, ఆలూరు, తుగ్గలి, వెల్దుర్తి మండలాల్లో చాలా తక్కువ పురోగతి సాధించారని, నిర్దేశించిన పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలనన్నారు. ముఖ్యంగా ఆదోని ప్రాంతంలో విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ లు అగ్రికల్చర్ అధికారులకు సరైన సహకారం అందించడం లేదనే ఫిర్యాదులు నా దష్టికి వచ్చాయని, విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ లు అగ్రికల్చర్ అధికారులతో సమన్వయము చేసుకొని ఈ క్రాప్ బుకింగ్ లో పురోగతి తీసుకొని రావాలని తహశీల్దార్లు అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.. పిఎం కిసాన్ కి సంబంధించి అర్హులైన వారిని మాత్రమే గుర్తించాలని, ఎక్కడ కూడా తప్పిదాలు జరగకుండా చూడాలన్నారు. ఒకవేళ డెత్ కేస్ లు ఏవైనా ఉంటే వాటిని వెంటనే డెత్ అని రిమార్క్ కాలమ్ లో మార్క్ చేసి, అనర్హత కింద పెట్టకుండా డెత్ సర్టిఫికెట్, లీగల్ హెయిర్ సర్టిఫికేట్ లు పరిశీలించి వారి వారసుల పేరున మ్యుటేషన్ చేయాలన్నారు. అదే విధంగా రైతుల ఖాతా నెంబ ర్లకు ఆధార్ సీడింగ్ చేయించుకోని వారికి ఆధార్ సీడింగ్ చేయించే వి ,దంగా చర్యలు తీసుకోవాలని అదేశించారు.అబాడీ సర్వే కి సంబంధించి 67 గ్రామాలకు గాను 58 గ్రామాలలో సర్వే పూర్తి చేసి నోటిఫికేషన్ 1 3 ఇవ్వడం జరిగిందని మిగిలిన 9 గ్రామాల్లో జరుగుతున్న గ్రౌండ్ ట్రూ తింగ్, గ్రౌండ్ వ్యాలిడేషన్ పనులు సెప్టెంబరు 15 నాటికి పూర్తి చేసే వి దంగా చర్యలు తీసుకోవాలని ఈఓఆర్డిల ను ఇంఛార్జి కలెక్టర్ ఆదేశించా రు. స్వమిత్వ ఈ కెవైసి కి సంబంధించి విఆర్ఓ లాగిన్ లో పెండింగ్ లో ఉన్న ఈ కెవైసి వారం రోజులలో పూర్తి చేయాలన్నారు. జగనన్న కి చె బుదాంకి సంబంధించి రెవెన్యూ కి సంబంధించి సరైన రీతిలో ఎండా ర్స్మెంట్‌లు ఇచ్చి అర్జీదారుల సంతప్తి శాతం పెంచే విధంగా చర్యలు తీసు కోవాలని రెవెన్యూ డివిజన్ అధికారులను ఆదేశించారు. మండల స్థాయి లో తహసీల్దార్, ఎంపిడిఓ, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌తో ఆర్డినేషన్ క మిటీ ఏర్పాటు చేయమని గతంలో చెప్పడం జరిగిందని, ఆ కమిటీని ఏర్పాటు చేసి, వారంలో ఒక రోజు పరిష్కారం చేసిన భూతగాదాలు తదితర సమస్యల వివరాలను మినిట్స్ రూపంలో పంపాలన్నారు. మీ సేవ సర్వీసులు బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం రీ సర్వే తదితర అంశాలపై ఇంచార్జ్ కలెక్టర్ సమీక్షించారు.సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ రెడ్డి, రమణకాంత్ రెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ అయిన డాక్టర్ పి.చంద్రశేఖర్ యాదవ్‌కి ఘనంగా సన్మానం

- బిసి జేపీసీ నాయకులు

కర్నూలు, సెప్టెంబర్ 01 మనం న్యూస్ :కర్నూలు సర్వజన వైద్యశాలలో సూపరింటెండెంట్ గా నిస్వార్థంతో రాయలసీమ ప్రజలకు ఎనలేని సేవలు చేశారు.ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో నూతన భవన నిర్మాణాలు నూతన పరిజ్ఞానంతో కూడిన వైద్య సదుపాయాలు కల్పించడంలో ప్రదాన పాత్ర పోషించారు.కర్నూలు మెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ గా ప్రొఫెసర్ గా పని చేస్తూ ఎంతో మంది విద్యార్థులను డాక్టర్లుగా చేశారు డాక్టర్ పి. చంద్రశేఖర్ యాదవ్ డాక్టర్ పి. చంద్రశేఖర్ యాదవ్ సేవలు రాయలసీమ ప్రజలు మర్వలేనిది డాక్టర్ పి చంద్రశేఖర యాదవ్. హర్ట్ అండ్ బ్రైన్ హాస్పిటల్ ఎండీ వ్యవహరిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు. డాక్టర్ రాజకీయాల్లో అడుగులు వేయాలి ప్రజా సేవకుడుగా ప్రజాప్రతినిధులుగా ఎదగాలని బిసి సంఘాల నాయకులు అలొచనలు శుక్రవారం కర్నూలు నగరంలో హార్ట్ అండ్ బ్రైన్ హాస్పిటల్ లో గౌరవనియులు శ్రీ డాక్టర్ పి. చంద్రశేఖర్ యాదవ్ గారి రిటైర్మెంట్ సందర్భంగా వారిని కలసి వారు చేసిన సేవలను గుర్తించి వారి సేవలను కొనియాడిన



బిసి జేఏసీ నాయకులు దేవపూజ ధనుంజయ్య ఆచారి రాష్ట్ర అధ్యక్షులు బిసి ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్. బత్తుల లక్ష్మికాంతయ్య బిసి రిజర్వేషన్ల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పాల్గొని రిటైర్డ్ అయినా శ్రీ డాక్టర్ పి చంద్రశేఖర యాదవ్ గారిని గౌరవంగా శాలువ కప్పి ఘనంగా సన్మానించి ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో సూపరింటెండెంట్‌గా కర్నూలు మెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్‌గా సేవలు అందించి రిటైర్డ్ అయి హార్ట్ అండ్ బ్రైన్ హాస్పిటల్ ఎండీగా ప్రజలకు సేవలు అందించేందుకు సిద్ధ మైనందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతూ ఇంకా మీరు రాజకీయాల్లో అడుగులు వేసి రాజకీయాల్లో కీలక పాత్ర పోషించి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సేవకుడుగా ప్రజాప్రతినిధులుగా ఎదగాలని బిసి కుల సంఘాల నాయకులు వారికి తెలిపారు ఈకార్యక్రములొ అయ్యన్న యాదవ్ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు. శ్రీనివాసులు రాష్ట్ర రజక సంఘం నాయకులు. శ్రీరాములు యాదవ్. రాష్ట్ర ప్రదాన కార్యదర్శి యాదవ హక్కుల పోరాట సమితి. కష్ణోజీరావు అరేకటిక సంఘం. కుర్వ వేంకట క్రిష్ణ బెస్త శ్రీరాములు. వడ్డర లక్ష్మణ్ణ రాష్ట్ర నాయకులు. రఘుయాదవ్ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపలో ఆ మంత్రికి అడుగడుగునా నిరసన సెగ

- గ్రామంలోకి రానివ్వమంటూ గ్రామస్థుల నిరసన..
- పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన పరిస్థితి.. మంత్రి అనుచరులు పనులు చేస్తామని లక్ష రూపాయలు తీసుకున్నారని ఆందోళన..
- నిరసన సెగతో తూతూ మంత్రంగా ముగించిన మంత్రి



ఆలూరు, సెప్టెంబర్ 1, మనం న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడప కార్యక్రమంలో శుక్రవారం దేవనకొండ మండలం పల్లెదొడ్డి గ్రామంలో పాల్గొన్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాంకు అడుగడుగునా నిరసన సెగ తగిలింది.మంత్రి గ్రామానికి వస్తున్నాడని తెలుసుకున్న గ్రామ ప్రజలు మూకుమ్మడిగా కలిసి గ్రామంలోకి రానివ్వమంటూ భీష్మించుకుని కూర్చున్నారు.విషయం తెలుసుకున్న పోలీసులు ముందుగానే అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. అయితే ఎట్టకేలకు గ్రామంలోకి వెళ్లిన మంత్రికి గ్రామంలో కొందరు బాధితులు ప్రశ్నల వర్షం కురిపించారు. మంత్రి అనుచరులైన దేవనకొండ జడ్పిటిసి గ్రామంలోని ఓ చోటా నాయకుడితో కలిసి పని చేపిస్తామని చెప్పి లక్ష రూపాయలు తీసుకున్నారు. కానీ ఇంత వరకు పని చేయలేదని డబ్బులు అడిగితే పై వాళ్ళకి ఇచ్చామని చెబుతున్నారు. ఆ పై వాళ్లు ఎవరో చెప్పాలని నిలదీశారు. దీంతో అక్కడ పరిస్థితి ఆందోళనకరంగా మారింది. అయితే పత్తికొండ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి జోక్యం చేసుకొని పరిస్థితి తెలుసుకున్నారు.డబ్బు తీసుకున్న నాయకులు సోమవారం మీడబ్బు తిరిగి ఇస్తామని చెప్పడంతో పరిస్థితి సద్దుమణిగింది. గ్రామంలోని ప్రజలు తమ వీధులకు రావాలని మంత్రికి సూచించినప్పటికీ ఆయన మాత్రం తూతూ మంత్రంగా కార్యక్రమం ముగించుకొని వెళ్లిపోయారు

## ప్రజల భవిష్యత్తుకు చంద్రబాబు ష్యూరిటీ : టి.జి భరత్

కర్నూలు, సెప్టెంబర్ 01, మనం న్యూస్ : రాష్ట్రంలో ప్రజల భవిష్యత్తు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే మారుతుందని చంద్రబాబు నాయుడు ష్యూరిటీ ఇస్తున్నారని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. నగరంలోని వన్ టౌన్ పరిధిలోని 8 వ వార్డు పరిధిలో ఆయన బాబు ష్యూరిటీ. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ఇంటింటికీ తిరిగి ప్రజలను కలిశారు. టిడిపి మేనిఫెస్టో వివరించి చెప్పారు. పేద ప్రజల బతుకులు మారాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. రాష్ట్రం ఇప్పుడున్న పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ గెలవాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు వస్తే ప్రజల భవిష్యత్తు బాగుంటుందన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చి నిరుద్యోగులకు ఉద్యోగాలతో పాటు ప్రజలకు ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. నేడు నిత్యవసర సరుకుల ధరలు పెరిగిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు చేపట్టి ప్రజలను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు ఇబ్బందులు లేకుండా ధరల నియంత్రణ చేస్తామన్నారు. ఇక కర్నూలు మున్సిపాలిటీ మీటింగ్ కి సంబంధించిన అజెండా సభ్యులకు ముందు రోజు ఇవ్వడం కరెక్టు కాదని.. వారం రోజుల ముందు సభ్యులకు ఇస్తే క్షుణ్ణంగా చదవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పరమేశ్, టిడిపి నేతలు రమేష్, మల్లి, వెంకటేశ్వర్లు, మంజు, లక్ష్మీనారాయణ, జబెయిర్, అశోక్, అభిలాశ్, సురేష్, హరి, ఎల్లయ్య, శ్రీకాంత్, శ్రీదేవి, నాగార్జున, శంకర్, శాంతి, షాకిర్, జుబేర్, కిట్టు, ఓంనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# 9,521 కౌలు రైతులకు రూ.7.14 కోట్లు జమ


- పంట నష్టపోయిన రైతన్నలకు ఇన్పుట్ సబ్సిడీ క్రింద అర్హులైన 805 మందికి రూ.1.26 కోట్లు జమ
- జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్





నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 1, మనం న్యూస్: దేశంలో ఎక్కడా లేనివిధంగా కౌలు రైతులు, దేవాదాయ భూములు సాగు చేసుకునే రైతులకు వరుసగా ఐదవ ఏడాది మొదటి విడతగా జిల్లాలో వైఎస్సార్ రైతు భరోసా క్రింద అర్హులైన 9,521 మందికి రూ.7.14 కోట్లు జమ చేశామని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వర్చ్యువల్ ద్వారా తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి కౌలు రైతులకు వైయస్సార్ రైతు భరోసా కింద ఆర్థిక సహాయాన్ని జమ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి, ఎంపి పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, మార్క్ ఫెడ్ ఛైర్మన్ పి.పి నాగిరెడ్డి, కేడీసీసీ బ్యాంక్ ఛైర్పర్సన్ ఎస్వీ.విజయ మహేశ్వరి, ఏపియస్పిడీసిఎల్ డైరెక్టర్ శశికళా రెడ్డి, నంద్యాల ఎంపిపి ప్రభాకర్, జెడ్పీటీసీ గోకుల్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ వరుసగా ఐదో ఎడాది మొదటి విడతగా కౌలు రైతులకు వైయస్సార్ రైతు భరోసా క్రింద అర్హులైన 9,521 మంది రైతన్నలకు రూ.7.14 కోట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి జమ చేశారన్నారు. అలాగే ఈ ఏడాది జూన్ మాసం 7, 8 తేదీలలో కురిసిన భారీ వర్షానికి 504 హెక్టార్లలో పంట నష్టపోయిన 805 మంది రైతులకు ఇన్పుట్ సబ్సిడీ క్రింద రూ.1.26 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. దీంతోపాటు ఈ క్రాఫ్ బుకింగ్, పంటల భీమా ప్రీమియం, వైయస్సార్ యంత్ర సేవ పథకం కింద పరికరాలు, నాణ్యమైన విత్తన సరఫరా, సీడ్ విలేజ్ ప్రోగ్రాం తదితర కార్యక్రమాల లబ్ధిని కూడా రైతులకు అందిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో కౌలు రైతులకు కూడా పెద్ద ఎత్తున రైతు భరోసా ఆర్థిక లబ్ధిని రాష్ట్ర ముఖ్యమంత్రి చేకూరుస్తున్నారన్నారు. అటవీ భూములు సాగు చేసుకునే రైతులకు కూడా రైతు భరోసా సహాయాన్ని అందిస్తున్నామన్నారు. ఈ ఏడాది జిల్లాలో 20వేల మంది కాలు రైతులకు సిసిఆర్సి కార్డ్స్ ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించిందన్నారు. పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ రైతు భరోసా అనేది రాష్ట్రప్రభుత్వం రూ.7500, కేంద్ర ప్రభుత్వం రూ.6000 విరాళంగా ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధితో కలిపి సంవత్సరానికి 13,500 రూపాయల మొత్తాన్ని మూడు విడతలుగా ప్రతి సంవత్సరం రైతులకు అందచేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని 9,521అర్హులైన కౌలు రైతులకు రూ.7.14 కోట్లు జమ చేశారన్నారు. అలాగే వర్షాలకు దెబ్బతిన్న ఉద్యాన పంట రైతులకు ఇన్పుట్ సబ్సిడీ క్రింద అర్హులైన 805 మందికి రూ.1.26 కోట్లు జమ చేశారన్నారు. ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మాట్లాడుతూ రైతుల కష్టాలు తీర్చాలన్న సదుద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు భరోసా కింద అర్హులైన ప్రతి రైతన్నకు ఆర్థిక లబ్ధిని చేకూరుస్తున్నారు. పి. యం. కిసాన్ తో సంబంధం లేకుండా ఎన్ని సాంకేతిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కౌలు రైతులకు కూడా రైతు భరోసా సహాయాన్ని అందజేస్తున్నారన్నారు. గతంలో లోను తీసు కుంటే తప్ప భీమా ప్రీమియం వర్తించేది కాదని... ప్రస్తుతం రైతు చెల్లిం చాల్సిన బీమా ప్రీమియం మొత్తాన్ని కూడా ప్రభుత్వమే చెల్లించి పంట నష్టపోయిన రైతన్నలకు ఇన్పుట్ సబ్సిడీ అందజేస్తుందన్నారు. అనంతరం కౌలు రైతు సోదరులకు రైతు భరోసా, పంట నష్టపోయిన రైతన్నలకు ఇన్పుట్ సబ్సిడీ మొత్తాల చెక్కును అందచేశారు.

## ఘనంగా రాఘవేంద్ర స్వామి ఆరాధన మహోత్సవం



నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 01. మనం న్యూస్: నంద్యాల పట్టణం బయటిపేటలో వెలిసిన శ్రీ ఆంజనేయ కోదండరామ స్వామి దేవస్థానం ఆవరణంలో గల శ్రీ గురు రాఘవేంద్ర స్వామి 352 ఆరాధన మెత్సవములు శుక్రవారం మధ్య ఆరాధన శనివారం ఉత్తరారాధన కార్యక్రమంలో నిర్వహించబడును.శుక్రవారం మధ్య ఆరాధన సందర్భంగా స్వామి వారి బందావనం నకు ఉదయం 7.30 నిమిషములకు స్వామివారికి పూజాది కార్యక్రమం ప్రారంభించడం జరిగినది. స్వామి వారి బందావనమునకు పంచామత అభిషేకములు. జరిగినవి. ఈ కార్యక్రమం శ్రీ గురు రాఘవేంద్ర స్వామి ప్రధాన అర్చకులు శ్రీ ఎంపీ విట్టల్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. అభిషేకం తదనంతరం స్వామివారి బందావనమునకు.ప్రత్యేక పూల అలంకరణ సేవ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం. అర్చకులు ప్రహల్లాదవరద స్వామి, ఉత్తరాది మఠం అర్చక స్వాములు సుధింద్రాచార్యులు పాల్గొని పూజారి కార్యక్రమాలు నిర్వహించారు.స్వామివారికి మహా నైవేద్యము. మరియు మహా మంగళహారతి ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్నా వెంకటేశ్వర్లు ధర్మకర్తల సభ్యులు. పుర ప్రముఖులు మరియు భక్తులు విరివిగా పాల్గొనడం జరిగినది స్వామి వారి దర్శనకు వచ్చినటువంటి భక్తాగ్రేషులకు స్వామివారి తీర్థ ప్రసాదములు ఇవ్వడం జరిగినది అని దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి రామాంజనేయ శర్మ తెలియజేశారు.

## శ్రీ మఠంలో సింగిల్ విండో ఛైర్మన్ వై.ప్రదీప్ రెడ్డి



మంత్రాలయం, సెప్టెంబర్ 1 (మనం న్యూస్) : శ్రీ రాఘవేంద్ర స్వామి 352 వ సప్త ఆరాధన ఉత్సవాల్లో భాగంగా, మధ్యారాధన వేడుకలను పురస్కరించుకుని వైసీపీ నేత, మంచాల సొసైటీ సింగిల్ విండో చ్కెర్మన్ వై. ప్రదీప్ రెడ్డి శుక్రవారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని , శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బందావనాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అంతకు ముందు వీరికి శ్రీ మఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపీ నరసింహ మూర్తి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈయనతో పాటు ఎస్ఐ వేణు గోపాల్ రాజ్, వైఎస్సార్ సీపీ మండల నాయకులు బూదూరు లక్ష్మి నారాయణ రెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, రైల్వే అధికారులు పీసీవోఎం సికింద్రాబాద్ నాగ్య నాయక్, గుంతకల్ సీనియర్ డివోఎం, శ్రవణ్ కుమార్, ఎస్ ఎం ఆర్, వాసునిక్, సీసీఐ నదీర్ షా, తుంగభద్ర స్టేషన్ మాస్టర్ సిద్దారెడ్డి, సీబిఎస్ ఆర్ కాశీనాథ్ తదితరులు ఉన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



ఆదోని సెప్టెంబర్ 01, మనం న్యూస్: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి చేసి రాష్ట్ర అభివద్ధికి తోడ్పాటున అందించాల్సిన అవసరం ఐదు కోట్ల ఆంధ్రులపై ఉందని టిడిపి నియోజకవర్గ మాజీ ఇంచార్జి గుడిసె కష్ణమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని మండగిరి గ్రామపంచాయతీలో ఆమె పర్యటించి నేరుగా ప్రజలతో మాట్లాడుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు, రాష్ట్రం నలబల అభివృద్ధి చెందడం సాధ్యమవుతుందన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ అంటూ మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే సామాన్య ప్రజలు బానిసత్వానికి గురవు కావాల్సి ఉంటుందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, తెలుగు యువత జిల్లా నాయకుడు రామకష్ణ, వడ్డేమాన్ గోపాల్, మాజీ ఎంపీపీ మురళి, వెంకట్రామన్ గౌడ్,సాదిక్ వలి, నాగిరెడ్డి, బాబురావు, రాఘవ, జమ్మన్న తదితరులు ఉన్నారు.

## విద్యుత్ సరఫరా కోసం సబ్ స్టేషన్ ఎదుట రైతుల ఆందోళన



రుద్రవరం, సెప్టెంబర్ 01, మనం న్యూస్ : విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని శుక్రవారం రుద్రవరం గ్రామానికి చెందిన రైతులు విద్యుత్ కేంద్రం ముందు ఆందోళన చేపట్టారు. ఓవైపు వర్షం లేకపోవడంతో మరోవైపు గత కొన్ని రోజులుగా వ్యవసాయ విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం వ్యవసాయ విద్యుత్ సరఫరా లేకపోవడంతో రైతుల చేరుకొని సంబంధిత అధికారులకు ఫోన్ చేయగా సిబ్బంది ఎవరు సమాధానం ఇవ్వడంలేదని తమకు సక్రమంగా విద్యుత్ సరఫరా చేయకపోతే పంటలు ఎండిపోతాయని తమకు ఇంకా పురుగులుమందులే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు.

## సిపిఐ బస్సు యాత్రకు ఘన స్వాగతం

ఓర్వకల్లు, సెప్టెంబర్ 01, (మనం న్యూస్): సిపిఐ ఆధ్వర్యంలో ఆగస్టు 17న విశాఖపట్నం నుంచి బయలుదేరినబస్సు యాత్ర శుక్రవారం ఓర్వకల్లుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఓర్వకల్లు మండల శాఖ ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ఎన్.రసూల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి పి.సుధాకర్, సహాయ కార్యదర్శి మహబూబ్ బాషా తదితరులు బస్సు యాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. బస్సు యాత్రలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు, రైతు సంఘం కార్యదర్శి కెవివి ప్రసాద్, మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాభవాని, అధ్యక్ష, కార్యదర్శులు చంద్రనాయక్, పెంచలయ్యలు వున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూ, విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటు పరం కాకుండా ఆపడం, పోలవరం ప్రాజెక్టు సత్వరం నిర్మించాలనే పలు డిమాండ్లతో బస్సు యాత్ర ప్రారంభించడం జరిగిందన్నారు. సెప్టెంబర్ 8న తిరుపతి నగరంలో లక్ష మందితో నిర్వహించే భారీ బహిరంగ సభతో బస్సు యాత్ర ముగుస్తుందన్నారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు బాలు,లీ, రఫీ, చిన్నా, రిజాస్, నవదీప్, హనీ, గిరి తదితరులు పాల్గొన్నారు.

## 6,965 కౌలు రైతులకు ఆర్థిక సాయంగా రూ.5.22 కోట్లు జమ

- జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య



కర్నూలు, సెప్టెంబరు, 01, మనం న్యూస్: వైఎస్సార్ రైతు భరోసా ఐదవ విడత మొదటి దఫా ద్వారా జిల్లాలోని 6,965 మంది కౌలు రైతులకు అండగా ఉండేందుకు గాను రూ.5.22 కోట్ల రూపాయలను నేరుగా వారి ఖాతాలలోకి రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడం జరిగిందని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు.ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి వైఎస్సార్ రైతు భరోసా పథకం ద్వారా రాష్ట్రంలోని పంట సాగుదారు హక్కు పత్రాలు (సీసీఆర్సీలు) పొందిన వారిలో అర్హులైన 1,46,324 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన కౌలు రైతులు, దేవాదాయ భూముల సాగుదారులకు తొలి విడత రూ.7500 చొప్పున వరుసగా ఐదవ విడత మొదటి దఫా వైఎస్సార్ రైతు భరోసా సాయంగా రూ.109.74కోట్లు, పంట నష్టపోయిన 11,373 మంది రైతులకు ఇన్పుట్ సబ్సిడీగా రూ.11.01కోట్లు మొత్తం రూ.120.75 కోట్ల రూపాయల మొత్తాన్ని బటన్ నొక్కి ప్రత్యక్ష ప్రసారం ద్వారా సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారుల తిలకించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుందు ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించిన జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, పాణ్యం శాసన సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, డిసిఎంఎస్ ఛైర్మన్ సిహెచ్. శిరోమణి మద్దయ్య, మార్కెట్ యార్డు ఛైర్మన్ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్సార్ రైతు భరోసా పథకం కింద కౌలు రైతులకు ఐదవ ఏడాది మొదటి విడత ఆర్థిక సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందజేయడం జరిగిందన్నారు. ఎటువంటి సొంత భూమి లేని నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండి పెట్టుబడి సాయంగా వారికి ఆర్థిక చేయూతను ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా కర్నూలు జిల్లాలో సీసీఆర్సీ కార్డులు పొందిన 6,701 కౌలు రైతులకు రూ.7,500/- చొప్పున రూ.5.02 కోట్లు, దేవాదాయ భూములు సాగు చేస్తున్న 264 రైతులకు రూ.7,500/- చొప్పున రూ.0.19 కోట్లు వారి ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడం జరిగిందని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య తెలిపారు. పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ రైతు భరోసా పథకం ద్వారా కౌలు రైతులకు అవసరమైన ఆర్థిక సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందజేయడంతో పాటు పంట పెంపకంలో భాగంగా రైతులకు అవసరమైన సలహా, సూచనలు రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ పొలం ఉండి వ్యవసాయం చేసుకోలేని రైతుల నుంచి భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం అంటే మక్కువ కలిగిన కౌలు రైతులకు కూడా రాష్ట్ర పభుత్వం ఆర్థిక సాయం తోడ్పడును అందిస్తున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి కౌలు రైతుల తరపున కతజ్ఞతలు తెలిపారు.వైఎస్సార్ రైతు భరోసా ఐదవ విడత మొదటి దఫా ద్వారా జిల్లాలోని కౌలు రైతన్నల ఖాతాల్లోకి ఆర్థిక సాయంగా జమైన నగదు వివరాలు నియోజకవర్గాల వారీగా,కోడుమూరు నియోజకవర్గానికి సంబంధించి 1,325 మంది రైతులకు రూ.99.37 లక్షలు, దేవాదాయ భూములు సాగు చేసుకుంటున్న 110 మంది రైతులకు రూ.8.25లక్షలు, మొత్తం 1,435 కౌలు రైతులకు రూ.1.07కోట్ల లబ్ధి,ఎమ్మిగనూరు నియోజకవర్గానికి సంబంధించి 998 మంది రైతులకు రూ.74.85 లక్షలు, దేవాదాయ భూములు సాగు చేసుకుంటున్న 58 మంది రైతులకు రూ.4.35లక్షలు, మొత్తం 1,056 మంది రైతులకు రూ.79.2 లక్షలు లబ్ధి,మంత్రాలయం నియోజకవర్గానికి సంబంధించి 933 మంది రైతులకు రూ.69.97 లక్షలు, దేవాదాయ భూములు సాగు చేసుకుంటున్న 17 మంది రైతులకు రూ.1.27లక్షలు, మొత్తం 950 మంది రైతులకు రూ.71.25 లక్షలు లబ్ధి,ఆదోని నియోజకవర్గానికి సంబంధించి 966 మంది రైతులకు రూ.72.45 లక్షలు, దేవాదాయ భూములు సాగు చేసుకుంటున్న 17 మంది రైతులకు రూ.1.27లక్షలు, మొత్తం 983 మంది రైతులకు రూ.73.72 లక్షలు లబ్ధి,పత్తికొండ నియోజకవర్గానికి సంబంధించి 635 మంది రైతులకు రూ.47.62 లక్షలు, దేవాదాయ భూములు సాగు చేసుకుంటున్న 19 మంది రైతులకు రూ.1.42 లక్షలు, మొత్తం 654 మంది రైతులకు రూ.49.05 లక్షలు లబ్ధి,పాణ్యం నియోజకవర్గానికి సంబంధించి 1,229 మంది రైతులకు రూ.92.17 లక్షలు, దేవాదాయ భూములు సాగు చేసుకుంటున్న 34 మంది రైతులకు రూ.2.55 లక్షలు, మొత్తం 1,263 మంది రైతులకు రూ.94.72 లక్షలు లబ్ధి, ఆలూరు నియోజకవర్గానికి సంబంధించి 738 మంది రైతులకు రూ.55.35 లక్షలు, దేవాదాయ భూములు సాగు చేసుకుంటున్న 22 మంది రైతులకు రూ.1.65 లక్షలు, మొత్తం 760 మంది రైతులకు రూ.57 లక్షల లబ్ధి రాష్ట్ర ప్రభుత్వం జమ చేసి కౌలు రైతులకు అండగా నిలిచిందనిజిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య వివరించారు.అనంతరం రూ.5.22 కోట్ల మెగా చెక్కును కౌలు రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ సిహెచ్.శిరోమణి మద్దయ్య, మార్కెట్ యార్డు ఛైర్మన్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఏపీఎంఐపి పిడి ఉమాదేవి, హార్టికల్చర్ అధికారి రామాంజనేయులు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ చంద్ర రావు, కౌలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్, జీపీఎస్ వద్దు..పాత పెన్షన్ ముద్దు



ఆదోని, సెప్టెంబర్ 01, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సిపిఎస్,జిపిఎస్ విధానాన్నే మాకు వద్దు అంటూ శుక్రవారం ఆర్ ఆర్ లేబర్ కాలనీ ప్రాథమికన్నత పాఠశాలలో ఎస్టియు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్టియూ రాష్ట్ర పురపాలక కమిటీ నాయకులు రమేష్ నాయుడు,ఎస్టీయు రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వీరచంద్ర యాదవ్ మాట్లాడుతూ లక్షలాది ఉద్యోగుల కుటుంబాల సామాజిక భద్రతకు గొడ్డలి పెట్టులా మారిందన్నారు.దండగమారి సిపిఎస్,జిత్తులమారి జిపిఎస్ విధానంతో ప్రభుత్వ ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందన్నారు. పాత పెన్షన్ విధానం మాత్రమే తమకు ఆమోదయోగ్యమని,రాష్ట్రంలో సిపిఎస్ విధానం అమలు ప్రారంభమైన సెప్టెంబర్ ఒకటవ తేదీని చీకటి రోజుగా అభివర్ణించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి తన విశ్వసనీయతను నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు.క్షేత్రస్థాయిలో ఎవరికీ ఆమోదయోగ్యం కాకున్నప్పటికీ జిపిఎస్ విధానాన్ని బలవంతంగా రుద్దడానికి ప్రయత్నించడం దుర్మార్గమన్నారు.చాలా రాష్ట్రాల్లో సిపిఎస్ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడానికి చిత్తశుద్ధితో ముందడుగు వేస్తుంటే, స్పష్టమైన హామీ ఇచ్చిన ఆంధ్రప్రదేశ్లో ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు.తమది స్నేహపూర్వక ప్రభుత్వమని పదేపదే చెబుతున్న ముఖ్యమంత్రి, పాత పెన్షన్ అమలు విషయంలో దాన్ని ఆచరించి చూపాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎస్ జిపిఎస్ పేర్లతో ఉద్యోగులను మభ్య పెట్టాలనుకోవడం సబబు కాదన్నారు.పాత పెన్షన్ విధానం మాత్రమే తమ లక్ష్యం అని స్పష్టం చేశారు.పెన్షన్ ప్రభుత్వాల బిక్ష కాదని, ఉద్యోగుల హక్కని సుప్రీంకోర్టు సైతం పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టియూ ఉపాధ్యాయులు గురురాజా, ఆనంద్, బేగం, ఇందిరా ప్రియాంక, పద్మావతమ్మ, రాముడు, నాగేష్, శ్రీరాములు, మధు సుదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ

- పార్టీ తరపున కార్యకర్తలకు భరోసా
- మండల నాయకుడు కిష్టపాడు చంద్ర

ప్యాపిలి సెప్టెంబర్ 01, మనం న్యూస్ : ప్యాపిలి పట్టణంలో జనసేన పార్టీ మండల నాయకుడు క్రిస్టిపాడు చంద్ర ఆధ్వర్యంలో జన సైనికులు కలచట్ల సునీల్ కుమార్, మధునాయుడు,రమేష్ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణి కార్యక్రమం చేపట్టారు.జనసేన పార్టీ మండల నాయకుడు చంద్ర మాట్లాడుతూ పట్టణంలో దాదాపు 315 పై క్రియాశీలక సభ్యత్వాలు పూర్తి అయ్యాయని తెలిపారు.పవన్ కళ్యాణ్ కార్యకర్తల మీద ఇష్టంతో అన్ని పార్టీలు మాదిరిగా కాకుండా పార్టీ కార్యకర్తలకు ఒక భరోసా అవ్వాలని ఉద్దేశంతో వినూత్నంగా ఆలోచించి పార్టీ కార్యకర్తల శ్రేయస్సు కోసం 500రూపాయలతో 5 లక్షల రూపాయలు బీమాతో సభ్యత నమోదు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.తన వ్యక్తిగత సంపాదన నుంచి కార్యకర్తల శ్రేయస్సు నిమిత్తం కోట్ల రూపాయలు ఇచ్చిన ఘనత జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి దక్కుతుందని, పార్టీ తరపున కార్యకర్తలకు భరోసా కల్పిస్తున్నారని, దేశంలో మరే రాజకీయ పార్టీల్లో లేని సౌకర్యం జనసేన పార్టీ కలగజేసిందని అన్నారు ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతం చేసిన జనసైనికులకు కతజ్ఞతలు తెలియచేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమం లో రంగస్వామి, శివయ్య, సురేష్, మధు కష్ణ, జగదీశ్, కొత్తకోట రామచంద్రుడు, జనసైనికులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబం సంతోషంగా ఉండటమే వైసిపి ప్రభుత్వం లక్ష్యం

- ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి




నంద్యాల ప్రతినిధి. సెప్టెంబరు 01. మనం న్యూస్: నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 30వార్డు ఎమ్మెస్ నగర్ నందు 144వ రోజు వార్డ్ ఇంచార్జ్ రామచంద్రుడు వార్డు కౌన్సిలర్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి పాల్గొని వార్డులో ప్రతిగడప తిరుగుతూ అక్కడి సమస్యలను మరియు సంక్షేమ అభివద్ధిపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు ప్రజలు వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సంక్షేమ పథకం ఇంటి వద్దకే అందించడం ఎంతో సంతోషంగా ఉందని అలాగే పింఛన్1వతేది ఉదయన్నే పింఛన్లు అందిస్తున్నందుకు జగనన్నకు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అభివద్ధి కేవలం శంకుస్థాపనలకే పరిమితమైందని వైఎస్ ఆర్ ప్రభుత్వంలో మాట తప్పని మడమ తిప్పని నేతగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతత్వంలో పట్టణంలో అనేక అభివద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. శంకుస్థాపన చేయడమే కాకుండా ప్రారంభోత్సవాలు కూడా తామే చేస్తుండం గర్వంగా ఉందని అన్నారు. పట్టణంలో అనేక అభివద్ధి కార్యక్రమాలు నిరాటంకంగా సాగుతున్నాయన్నారు. ప్రజా అవసరాలను తీర్చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన పలు సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏపీఎస్పీడీసీఎల్ శశికళ రెడ్డి వార్డ్ వైసిపి నాయకులు కష్ణారెడ్డి, రామకష్ణ, తులసి, దివాకర్, రవి, శంకర్, లోకేష్, మధు, చౌటు, రాజేష్, మరియు మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, భాస్కర్ రెడ్డి, కిరణ్, దండే సుధాకర్, అధికారులు వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజల సమస్యలపై బైరెడ్డి సిద్దార్థ రెడ్డి ఆవేదన

- నంద్యాల ఎంపీ, ఎమ్మెల్సీ, కర్నూల్ ఎమ్మెల్యే సాక్షిగా తన ఆవేదన వెదజల్లిన సిద్దార్థ
- ప్రోటోకాల్ సమస్యపై రోడ్లు ఎక్కి రచ్చరచ్చ చేయడం
- రానున్న ఎన్నికల్లో వైకాపా పార్టీకి భారీ మెజార్టీ తెప్పిస్తాం
- రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి






నందికొట్కూరు ప్రతినిధి, సెప్టెంబర్ 01, (మనం న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నందికొట్కూరు నియోజకవర్గ యువ నాయకుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని చెప్పి ఇచ్చిన మాట ప్రకారం వైయస్ జగన్ నేడు గుండెల్లో పెట్టుకొని చూసుకోవడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి ఒక బ్రాండ్ అంబాసిడర్‌ల తయారు చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి. అయితే గత రెండు రోజుల క్రితం జరిగిన నం దికొట్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం మెత్సవంలో నంద్యాల పార్లమెంట్ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి ఎమ్మెల్సీ ఇస్సాక్ కర్నూలు ఎమ్మెల్యే ఆఫీస్ ఖాన్ ల సాక్షిగా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తన ఆవేదనను నియోజకవర్గ కార్యకర్తలు, అభిమానుల ఎదుట పంచుకున్నారు. ఈ ప్రమాణ స్వీకార మెత్సవంలో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేయడంతో నందికొట్కూరు నియోజకవర్గంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నందికొట్కూరు నియోజకవర్గంలో నందికొట్కూరు జూపాడుబంగ్లా పగిడాల కొత్తపల్లి మిడుతూరు పాములపాడు 6 మండలాలు ఉన్నాయి. ఈ ఆరు మండలాల్లో 1,97, 870 మంది ఓటర్లు పురుషులు 97,000 స్త్రీలు 99 వేల మంది ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయి. ఇప్పటివరకు నందికొట్కూరు నియోజకవర్గానికి 15 సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. 2019 ఎన్నికల్లో నందికొట్కూరు నియోజకవర్గం నుండి తొగురు ఆర్థర్ ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అవకాశం కల్పించారు ప్రస్తుత రాష్ట్ర వైకాపా యువజన విభాగం అధ్యక్షుడు నందికొట్కూరు నియోజకవర్గం వైకాపా ఇన్చార్జ్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఈ ఎన్నికల్లో ప్రధాన పా త్ర పోషించి ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు కషిచేసి భారీ మెజార్టీతో గెలిపిం చిన విషయం అందరికీ తెలిసిందే.. 2019 ఎన్నికల అనంతరం ఎమ్మెల్యే తోగురు ఆర్థర్ , బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిలకు కొంతకాలం బాగానే ఇ ద్దరూ కలిసి మెలిసి ఉన్నప్పటికీ అనతికాలంలోనే కొందరు నేతల స్వార్థ ప్రయోజనాల కోసం ఇద్దరి మధ్య చిచ్చు పెట్టి విభేదాలు వచ్చేలా చేశారని అందువల్లే ఎవరికి వారు యమునా తీరే అన్నట్లుగా వ్యవ హరిస్తున్నట్లు నియోజకవర్గంలో చెప్పుకుంటు న్నారు. గత మూడున్నర ఏళ్లుగా నందికొట్కూరు నియోజకవర్గంలో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వర్గీయులు ఎమ్మెల్యే తోగురు ఆర్థర్ వర్గీయులు కూడా ఎవరికి వారు వేరువేరుగా వైకాపా పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల పంపిణీ, అభివద్ధి కార్యక్ర మాల ప్రారంభోత్సవాలు ఏది జరిగినా కూడా వేరువేరుగానే నిర్వహిం చుకుంటూ వెళ్తున్నారు. దీనివల్లే గత రెండేళ్లుగా నందికొట్కూరు నియో జకవర్గంలో ఏ అభివద్ధి సంక్షేమ పథకాల కార్య క్రమాలు జరిగిన ఫ్లెక్సీ లో ఎమ్మెల్యే ఫోటోలు లేవని, ప్రోటోకాల్ పాటిం చడం లేదని ప్రోటో కాల్ వివాదం ముదిరి పార్టీ అధిష్టానం దష్టికి వెళ్ళిం ది. పార్టీ అధిష్టానం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షులు, ఉమ్మడి జిల్లాల సీనియర్ నేతల దష్టికి మరియు ప్ర భుత్వ సలహాదారు స జ్జల రామకష్ణారెడ్డి పార్టీ పెద్దలు పంచాయతీలు పెట్టి కలిపేందుకు ప్రయత్నించినప్పటికీ వారి ప్రయత్నాలు విఫలమ య్యాయి. గత జూలై నెల లో 17వ తేదీన రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పగిడ్యాల నందికొట్కూరు పట్టణంలో రూ 2. 38 కోట్ల తో నిర్మించిన రెండు ఇండోర్ స్టేడియాలను రాష్ట్ర క్రీడా శాఖ మాత్యులు ఆర్కే రోజా ,నంద్యాల పార్లమెంట్ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి లసమక్షంలో అట్టహాసంగా ప్రా రంభించారు. ఈ ప్రారంభోత్సవాలకు నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ ను పిలవకుండా, ప్రోటోకాల్ పాటించకుండా ఇండోర్ స్టేడియాలను ప్రా రంభించారంటూ ఎమ్మెల్యేతొగురు ఆర్థర్ వర్గీయులు నందికొట్కూరులో ఉన్న కొందరు కుల సంఘాలతో కలిసి ధర్నాలు రాస్తారోకోలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దష్టికి కూడా ఈ ప్రోటో కాల్ సమస్యను తీసుకెళ్లినట్లు తెలిసింది. ఈ విషయం సద్దుమణిగిన ప్పటికీ రెండు రోజుల క్రితం జరిగిన నందికొట్కూరు నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మెత్సవంలో వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నందికొట్కూరు నియోజకవర్గంలో కొత్తపల్లి మండలం, పాములపాడు మండలం, నందికొట్కూరు పట్టణంలో ఇళ్ల స్థలాలు లేక ప్రజలు అడుగుతున్నారని, గ్రామాలకు రహదారులు లేక గహాలు నిర్మించుకోలేక, రైతులు పంటలు పండించుకోవాలంటే సాగునీరు అందక, విద్యుత్ సరఫరా సక్రమంగా లేక ఇబ్బందులు పడుతుంటే ఈ సమస్యలపై ఎమ్మెల్యే కానీ వారి వర్గీయులు కానీ రోడ్లెక్కి ధర్నాలు, రాస్తారోకోలు చేయరు, ప్రభు త్వ పెద్దల దష్టికి ఈ సమస్యలపై అడగరు కానీ ఒక ప్రోటోకాల్ గురించి మాత్రమే మాట్లాడతారని ఎమ్మెల్సీ ఇస్సా క్ ఎంపీ పోచ బ్రహ్మానందరె డ్డి, కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ లకు వి వరించారు. నియోజకవర్గం లో రైతులు ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడు తున్నారని వారి సమస్యల పరిష్కారానికి కషి చేయాలని కానీ బైరెడ్డి సి ద్ధార్థ రెడ్డి గురించి మాత్రమే ఫిర్యాదులు చేస్తారని తన ఆవేదనను వ్య క్తం చేశారు. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నూతన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మెత్సవంలో తన మాటలు నియోజకవర్గంలో ఉన్న కార్యకర్తలు, వైకా పా నేతలు, అభిమానులకు కొందరికి బాధను కలిగించినప్పటికీ మరి కొందరు తీవ్రంగా మండిప డుతున్నారు. నియోజకవర్గంలో ఆర్థర్ ఎవరో తెలియనప్పటికీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో ని యోజకవర్గ ఇన్చార్జి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వైకాపా పార్టీ అభ్యర్థి గెలుపు కొర కు ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేసే గెలిపించాలని కోరడంతో మా త్రమే ఓట్లు వేసి గెలిపించామని లేకపోతే పరిస్థితి వేరేలా ఉండేదని చె ప్పుకొస్తున్నా రు నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులు. రాష్ట్ర ముఖ్య మంత్రి వైయ స్ జగన్మోహన్ రెడ్డి కూడా నందికొట్కూరు నియోజకవర్గం లో జరుగుతున్న వర్గ విభేదాలు, ప్రోటోకాల్ సమస్యలపై ప్రధానంగా బై రెడ్డి సిద్ధార్థ రెడ్డి కషిని కూడా గుర్తు చేసుకొని కొందరు పనిగట్టుకుని బైరె డ్డి సిద్ధార్థ రెడ్డిపై చేస్తున్న ఆరోపణలు, విమర్శలు కుట్రలకు జగనన్న పు లిస్టాప్ పెట్టాలని నియోజకవర్గ వైకాప నేతలు, కార్యకర్తలు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అభిమానులు కోరుతున్నారు. ఎమ్మెల్యే చుట్టూ ఉన్నది అందరూ టిడిపి నేతలే: నాగసేనారెడ్డి వైకాపాస్ సీనియర్ నాయకులు. నందికొ ట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ చుట్టూ ఉన్నది 2019 ఎన్నికల్లో వైకాపా పార్టీకి వ్యతిరేకంగా ఓట్లు వేసిన తెలుగుదేశం పార్టీ నేతలే. వారి వల్ల వైకాపా పార్టీకి కూడా తీవ్ర నష్టం జరుగుతుంది.



నియోజకవర్గంలో నిజమైన వైకాపా కార్యకర్తలు, కొందరు తెలుగుదేశం పార్టీ నేతలు పని కట్టుకొని మరి గ్రామాల్లో గొడవలు సష్టిస్తూ ఎమ్మెల్యేకు లేనిపోనివి చెప్పి కేసులు నమోదు చేయించడం పరిపాటిగా మారింది. అలాంటి నాయకుల వల్ల రానున్న రోజుల్లో వైకాపా పార్టీకి తీవ్ర నష్టం జరిగే పరిస్థితి ఉంది. బైరెడ్డి సిద్ధార్థ న్న వాటినాన్నిటిని గుర్తించి నేడు పార్టీకి వన్నె తెస్తూ పార్టీ అభివ ద్ధికి కషి చేస్తుంటే అనవసరంగా తప్పుడు ప్రచారాలు చేస్తూ కులాలు, మతాల మధ్య చిచ్చుబెడుతున్నారు.

## ప్రజలు భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ



మంత్రాలయం, సెప్టెంబర్ 01, మనం న్యూస్ : భవిష్యత్తుకు గ్యారెంటీ చంద్రబాబు గ్యారెంటీ అనే హామి పత్రాలను టిడిపి నియోజకవర్గ ఇంచార్జి పాలకుర్తి తిక్కారెడ్డి ప్రారంభించారు. శుక్రవారం రాఘవేంద్రస్వామి మధ్యారాధన సందర్భంగా రాఘవేంద్రుని దర్శించుకున్న ఆయన ఆ పార్టీ మండల అధ్యక్షులు పన్నగ స్వామి, నియోజకవర్గ పరిశీలకురాలు శివబాల ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దష్టిలో పెట్టుకుని అధికారంలోకి వస్తే చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాల మ్యాన్ఫేష్టు ద్వారా ముందుగా ప్రకటించారని తెలిపారు. నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఆడ బిడ్డకు నెలకు 15 వందలు, తల్లికి వందనం పేరుతో ఏడాదికి 15 వేలు, అన్నదాతకు ఏడాదికి 20 వేలు, యవగళం ద్వారా యువతకు 3 వేల రూపాయలు ఇవ్వడం జరిగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్ చార్జ్ ఎల్లారెడ్డి, బిసి నియోజకవర్గ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, బిసి జనరల్ సెక్రటరీ వట్టేప్ప గారి నరసింహులు మీడియా ఇంచార్జ్ విజయరామిరెడ్డి నాయకులు అశోక్ రెడ్డి కష్ణమోహన్ రెడ్డి, బెస్త పవన్ కుమార్, సీనియర్ నాయకులు హండే హనుమంతు, వనికె నాగరాజు, సున్నం రామకష్ణ, బ్రదర్స్, మేకల నరసింహ శివ ఇతర గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోడి కత్తి - బాబాయ్ హత్య.. జగన్ పదవి కోసం ఆడిన నాటకాలే

- టిడిపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి సోమిశెట్టి వెల్లడి



కర్నూలు, సెప్టెంబర్ 01, మనం న్యూస్ : 2019 ఎన్నికలకు ముందు అధికార దాహంతో వై.సి.పి. అధ్యక్షులు వై. యస్. జగన్మోహన్రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఆసక్తికరమైన కోడి కత్తి. బాబాయ్ హత్య నాటకాన్ని ప్రదర్శించి, ఆ నాటకానికి సంభందించిన నిందలను మాత్రం చంద్రబాబు గారి పైన వేసి ఎన్నికల్లో లబ్ధిపొందారనీ తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఆరోపించారు. అధికారం కోసం తన పార్టీకి చెందిన బోత్స సత్యనారాయణ బంధువైన మచ్చ శ్రీనివాసరావు ద్వారా కోడి కత్తినాటకాన్ని మొదలు పెట్టించి, దానిని శ్రీను ద్వారాపూర్తిచేయించి, ఇందుకు ప్రతిఫలంగా శ్రీనివాసరావుకు అప్పట్లో వైజాగ్ జిల్లా పరిషత్ యస్టి లకు కేటాయించినప్పటకిని తిరిగి రిజర్వేషన్లు మార్పు చేయించి శ్రీనివాసరావుకు జడ్.పి. చైర్మన్ పదవి అప్పచెప్పారనీ అన్నారు. అయితే దీనిని అప్పటి ఈ నాటకాన్ని రక్తికట్టించేందుకు ఆనిందను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు చేసిన కుట్ర అని జగన్ ఆరోపించి ప్రజలను మోసగించారని అన్నారు. సాక్ష్యాత్తు కోడి కత్తిక శీను కేసును వాదించిన న్యాయవాది సలీం జగన్మోహన్రెడ్డి కోర్టుకు వస్తేనే అన్ని నిజాలు బయటకు వస్తాయని చెప్పారంటే జగన్ మరియు వారి పార్టీ నాయకులు ఎంతటి కుట్రకు పాల్పడ్డారో తెలిసిపోయింది. అనవసరంగా చంద్రబాబుగారిని భాద్యులను చేయాలనీ జగన్ కుట్రచేసి ప్రచారం చేయించుకున్నారు. దీని వెనుక అసలు కుట్రదారులు వై. విజయసాయిరెడ్డి, వై.వి. సుబ్బారెడ్డి, సజ్జల రామక్రిష్ణారెడ్డి, తోత్చ్సు సత్యనారాయణ మొదలగు వారేననీ, ఈ నాటకం జరిగి ఇందులో అరెస్టు అయిన శ్రీనును ఇప్పటి వరకు ఎందుకు జైలులో ఉంచారనీ ప్రశ్నించారు. ఎంతో మంది హత్యలు చేసిన, చేయించిన వై.సి.పి. నాయకులు దర్జాగా బయత తిరుగుతుంటే శ్రీసుకు ఎందుకు బెయిల్ మంజూరు కాలేదనీ ప్రశ్నించారు. ఒకపక్క శ్రీను కుటుంభ సభ్యులు కోర్టుల చుట్టూ తిరుగుతూ విసిగి వేసారిపోయారనీ తెలిపారు.తర్వాత జరిగిన బాబాయ్ వివేకానందరెడ్డి హత్య గురించి ముందుగా గుండెపోటన్నారు, తర్వాత నారాసుర రక్తచరిత్ర అంటూ సొంత పేపర్ సాక్షి, చానల్ లో కధనాలు ప్రచారం చేశారు. కేసును సిబిఐ కి అప్పగించాలనీ అప్పట్లో డిమాండ్ చేశారు. తాను అధికారంలోకి రాగానే సిబిఐ విచారనను వ్యతిరేకించారనీ, తర్వాత వివేక గారి కూతురు సునీత గారు సిబిఐ వచారనణ కోరినందున వివేకా హత్యకేసులో ఎవరు నిందింతులుగా ఉన్నారో సిబిఐ వారి విచారణలో ఒక్కొక్కటిగా బయటకు వచ్చాయనీ, వై.యస్. జగన్ సోదరుడు అవినాష్రెడ్డి పాత్ర ఎంతఉందో వారిని కాపాడేందుకు జగన్ ఎన్నిసార్లు ఢిల్లీకి వెళ్లారో ప్రజలు అన్ని గమనించారనీ అందువల్లనే ఆ రోజు రాష్ట్ర ప్రజలు జగన్మోహన్రెడ్డి చేసిన కుట్రపూరిత రాజకీయాలను అర్థం చేసుకొన్నారనీ, అందుకే ఈ రోజు చంద్రబాబునాయుడు గారు ఎక్కడికి వెళ్లినా వారిని సాధరంగా ఆహ్వానిస్తూ, వారికి మద్దతుగా నిలుస్తున్నారనీ, అలాగే శ్రీ నారా లోకేష్ గారు చేపట్టిన యువగళం పాదయాత్రను కూడా విజయవంతం చేస్తున్నారనీ, రానున్న ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారనీ, ఆంద్ర రాష్ట్రంలో ఆచరణసాధ్యం కాని హామీలిచ్చి, ప్రజలను మోసగించి, అధికారంలోకి వచ్చిన జగన్కు తగిన గుణఫారం చెప్పి, 2024 ఎన్నికలలో తెలుగుదేశంపార్టీని గెలిపించాలనీ విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

## రాష్ట్రంలో రాక్షసపాలన

- వైసిపికి బుద్ది చెప్పడం ఖాయమన్న జివి

గుంటూరు, సెప్టెంబర్ 1, (మనం న్యూస్): రాష్ట్రంలో రాక్షస పాలన రాజ్యమేలుతోందని టిడిపి నేత, ఎమ్మెల్యే జివి ఆంజనేయులు అన్నారు. టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబు తలపెట్టిన యువగళం పాదయాత్ర రెండు వందల రోజుకు చేరుకున్న సందర్భంగా పార్టీకి మంచి జోష్ వచ్చిందన్నారు. లోకేష్ బాబు తలపెట్టిన యువ గళం పాదయాత్ర రెండు వందల రోజుల్లో రెండువేల కిలోమీటర్లపైబడి చేరుకుందని అన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు ముద్దులు వచ్చిన అధికారానికి వచ్చిన తరువాత గుద్దులు గుద్దుతున్నట్లుగా సాగుతోందని అన్నారు. రేపటి నుండి నలభై రోజుల పాటు ఈ యాత్రలు సాగుతాయని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విఫలయ్యారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి బుద్ధి చెబుతారని అన్నారు.

## ఆధునీకరించిన ఆర్టిసి బస్టాండ్‌ను ప్రారంభించిన మంత్రి





- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

బేతంచర్ల సెప్టెంబర్01, మనం న్యూస్: రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనగర్ రెడ్డి కోటి 60 లక్షలతో ఆధునికరించి వసతులతో నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ ను ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ఎంపీ పోచ బ్రహ్మారెడ్డి జిల్లా ఏపీ ఎస్ ఆర్ టి సి ఎండి ద్వారక తిరుమల రావు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి పాల్గొన్నారు అనంతరం మంత్రి మాట్లాడుతూ మా చిన్నాన్న రామ్మోహన్ రెడ్డి కోట్లు విలువ చేస్తే స్థలం గ్రామ ప్రజల కోసం ఉచితంగా స్థలాన్ని ఇచ్చారు 1993లో ఆర్టీసీ బస్టాండ్ ను ప్రారంభించారు ఆర్టీసీ బస్టాండ్ చిన్నగా మూడు ఫ్లాట్ ఫామ్ ల తో ఏర్పాటు చేశారు ప్రయాణికులకు ఎటువంటి సౌకర్యాలు లేకుండా ఉండేది కానీ 2014లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై నాపై ప్రజా ప్రతినిధులపై నమ్మకంతో 2014లో ఎమ్మెల్యేగా గెలిపించారు కానీ అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న మా చేతులు కాళ్లు కట్టేసిన స్థితిలో వుండినా కూడా 2019లో కూడా అదే నమ్మకంతో మీరు మళ్లీ గెలిపించారు ఆ నమ్మకంతోనే కోట్లతో అభివద్ధి పనులు చేస్తున్నాం అంటే అది మీ విజయమే అన్నారు కానీ ప్రతిపక్ష పార్టీ ఏదో ఒక యాత్ర పాదయాత్ర అంటూ అభివద్ధి లేదంటూ చెబుతున్నారు ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం అభివద్ధి కాదా అని తమ రాజు పల్లి నుండి సిమెంట్ నగర్ బేతంచర్ల వరకు డబల్ రోడ్డు వేయడం అభివద్ధి కాదా మండలంలో ప్రతి గ్రామానికి రోడ్లు వేయడం అభివద్ధి కాదా మద్దిలేటి దేవస్థానం డబల్ రోడ్డు కనుమ కింది కొట్టాల గ్రామానికి రోడ్డు లేక డోలాలో మహిళలను కానుపులకు వైద్యశాలకు తరలించేవారు అని అలా ఉన్న గ్రామానికి రోడ్లు వేసిన ఘనత మా ప్రభుత్వాన్ని అన్నారు అది అభివద్ధి కాదా అని టిడిపి నాయకులకు సవాల్ విసిరారు నియోజకవర్గంలో జాతీయ రహదారి 340 నంబర్ 750 కోట్లతో జాతీయ రహదారి పనులు వేగంగా జరుగుతున్నాయని నియోజకవర్గంలోనే జాతీయ రహదారి ప్రారంభమై నియోజకవర్గంలోని ముగింపు అయ్యేది రాష్ట్రంలో ఎక్కడ లేదన్నారు ఇది అభివద్ధి కాదా అన్నారు మండలంలో నీళ్ల కోసం ఎంతో ఇబ్బంది గా ఉండేదని నియోజకవర్గానికి స్వచ్ఛమైన నీరు ఇవ్వాలని 350 కోట్లతో గోరకల్లు రిజర్వాయర్ నుండి పైపులైను ద్వారా బుగ్గానపల్లె తాండ వద్ద 8 ఎకరాలలో నీటిని శుభ్రం చేయడానికి నిర్మాణ పనులు జరుగుతున్నాయి నీటిని శుభ్రం చేసి మినరల్ వాటర్ కు మిన్నంగా స్వచ్ఛమైన నీరును నియోజకవర్గ ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి నీళ్లు అందిస్తామని ఇది అభివద్ధి కాదా అని అన్నారు మద్దిలేటి స్వామి క్షేత్రానికి డబల్ రోడ్డు 50 కోట్లతో అభివద్ధి పనులు చేశామన్నారు పాలుట్ల రాముడు గుడి కి వెళ్లడానికి ఆరు కోట్ల 50 లక్షలతో రోడ్డు పనులు జరుగుతున్నాయని గ్రామ పెద్దల సహకారంతో పెద్దాయన శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాలను ఏర్పాటు చేశారు వైద్యశాలను సిహెచ్ వైద్యశాలగా చేశామన్నారు రంగాపురంలో సిహెచ్ వైద్యశాలగా ఏర్పాటు చేశామన్నారు పిల్లలకు విద్యా కోసం గొరుమాను కొండ తండా సమీపంలో 40 కోట్లతో బిసి సంబంధించిన మగ పిల్లలకు హాస్టల్ ఐటిఐ ఎమ్మెస్ ఎం ఈ పాలిటెక్నిక్ కాలేజీ విద్య కోసం విద్య హబ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు మండలంలో విద్యా వైద్యం రోడ్లు తాగునీరు షాది ఖానా అన్ని అభివద్ధి పనులు చేస్తున్నామని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బేతంచర్లకు వచ్చినప్పుడు నియోజకవర్గం నీ మోడల్ నియోజకవర్గంగా చేస్తామని చెప్పిన మాటలు అభివద్ధి పనులు జరుగుతున్నాయని ప్రతిపక్ష పార్టీ వారు చెబుతున్న వాస్తవాలు గమనించాల్సిన ప్రజలదే అని అన్నారు ఆర్టీసీ ఎండి రాష్ట్రంలో 1500 బస్సులు కొత్తవి బస్సులు బస్సులు వస్తున్నాయని రాష్ట్రంలో ఎన్నో ఇబ్బందులు ఉన్న సంక్షేమం అభివద్ధి పనులు చేస్తున్నావ్ ఏపీఎస్ఆర్టీసీ 50 వేల మంది ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారికి భద్రత కల్పించిందని ఆర్టీసీ ఉద్యోగులు వత్తిలో రాష్ట్రానికి సేవ చేయాలని అన్నారు డోన్ పట్టణంలో అభివద్ధి పనులు చేస్తున్నామని ప్రతిపక్ష పార్టీ కొత్తగా ప్రతి ఇంటికి సెంటున్నరా ఇస్తామని ఇంటి దగ్గరికి వస్తున్నారని వారి అబద్దాల మాటలు విని మోసపోకండి అని అన్నారు ప్రజలే అభివద్ధి పనులు వారికి చెప్పాలి అన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బాబుల్ రెడ్డి వైస్ కాజా హుస్సేన్ మూర్తుజావలి చింతల నాగిరెడ్డి ఖాజా హుస్సేన్ ఖాజా హుస్సేన్ పిట్టల జాకీర్ మండల వివిధ శాఖల అధికారులు వైసిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఖరీఫ్ ఆశల గల్లంతుతో రైతుల్లో ఆందోళన

- వర్షాభావంతో దిక్కుతోచని స్థితిలో రైతాంగం

ఒంగోలు, సెప్టెంబర్ 1, (మనం న్యూస్): ఖరీఫ్‌పై ఆశలు గల్లంతయినట్లేనని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపున రబీ కూడా రానే వస్తోంది. వర్షాలు పడితే తప్ప రబీలోనూ పంటలపై ఆశలు కనిపించడం లేదు. జిల్లాలో నాలుగేళ్ల తర్వాత మళ్లీ కరువు వచ్చింది. నీటి సమస్య కూడా జఠిలమయ్యేలా ఉంది. ఇదే పరిస్థితి కొనసాగితే భూగర్భజలాలు కూడా అడుగంటేలా ఉన్నాయి. ఇప్పటికే ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. ఖరీఫ్ సాగు అర్ధాంతరగా ఆగిపోవడానికి కారణం వర్షాభావమే. మూడు నెలల్లో 30 శాతం లోటు ఉంది. ఆగస్టు నెలాఖరుతో ఖరీఫ్ సీజనుకు అదును దాటుతుంది. గడిచిన మూడు నెలల్లో సాగు జరిగితే సెప్టెంబరులో ఎదుగుదల, పూతపిందె..తర్వాత నూర్పిడి ఉంటుంది. ఇప్పటి వరకూ 18 శాతం విస్తీర్ణంలోనే పంటలు సాగయ్యాయి. మాగాణి, ఆరుతడి పంటల సాగు కూడా గగ నంగానే మారింది. వరినారు పోశారు. పొగనారు మళ్లు పోస్తున్నారు. నీటి పైనే స్పష్టత లేదు. వర్షాలపైనా నమ్మకం లేదు. కొన్ని చోట్ల నువ్వు సాగుచేశారు. ఇపుడే పీకారు. ఏదేమైనా ఇవి కూడా ఆశాజనకంగా లేవు. మరో నెలరోజులపాటు ఖరీఫ్‌కు అవకాశం ఉందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. అయితే సెప్టెంబ రులో వర్షాలు కురవాలి. సాధారణ వర్షపాతమే 128.5 మిల్లీమీటరు ఉంది. ఇప్పటికే కరువు పరిస్థితులున్నందున భారీ వర్షాలు కురిస్తే తప్ప ఖరీఫ్‌పై ఆశలు పోయినా రబీకి సానుకూలత ఏర్పడుతుంది. వర్షాలు లేకుండా ప్రత్యామ్నాయ పంటలపైనా దృష్టిసారించినా ఫలితం కనిపించడం లేదు.

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు




మంత్రాలయం, సెప్టెంబర్ 1, (మనం న్యూస్) : శ్రీ రాఘవేంద్ర స్వామి 352 వ సప్త ఆరాధన మహోత్సవాలు సందర్భంగా, శుక్రవారం సాయంత్రం యోగీంద్ర కళామంటపలో ఏర్పాటు చేసిన సాంస్క ృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చెన్నై కు చెందిన డా. శోభన స్వామి నాథనన్ బృందం నిర్వహించిన పంచవీణా కార్యక్రమం, బెంగళూరు కు చెందిన రాయచూరు శేషగిరి దాస్ వారి దాసవాని, కలబుర్గ ఓంకార్ నృత్య సధన్ వారిచే ఏర్పాటు చేసిన నృత్య రూపకల్పన భక్తులను ఎంతగానో అలరించాయి. కళాకారులకు పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు శేష వస్త్రము, ఫల మంత్రాక్షితలు ఇ చ్చి ఆశీర్వదించారు.




## తిరుమల కాలిబాటలో మరో చిరుత సంచారం

- కెమెరాల్లో గుర్తించిన అధికారులు

తిరుమల, సెప్టెంబర్ 1, (మనం న్యూస్): తిరుమల కాలినడక మార్గంలో చిరుత పులులు కలకలం సృష్టిస్తున్నాయి. అలిపిరి నడకమార్గంలో ఇప్పటికే నాలుగు చిరుతలను పట్టుకున్న అధికారులు. మరో చిరుత పులిని గుర్తించారు. గత నెలలో పులిదాడిలో మరణించిన నెల్లూరుచిన్నారి లక్షిత మృతదేహం దొరికినచోటే ఈ ఐదో చిరుత తిరుగుతున్నట్లు గుర్తించారు. అలిపిరి కాలిబాట లక్ష్మీనరసింహ ఆలయం వద్ద సంచరించిన దృష్యాలు అక్కడ ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాలో నమోదయ్యాయి. దీంతో అధికారులు దానిని పట్టుకోవడానికి ఏర్పాటు చేస్తున్నారు. అలిపిరి మెట్లమార్గంలో మొత్తం ఐదు చిరుత పులులు తిరుగుతున్నట్లు టీటీడీ, అటవీ అధికారులు గుర్తించిన విషయం తెలిసిందే. వాటిలో ఇప్పటికే నాలుగు చిరుతలు బోనుల్లో చిక్కాయి. తాజాగా మరొకటి కనిపించడంతో దానిని కూడా వీలైనంత త్వరగా పట్టుకోవాలని నిర్ణయించారు. అయితే తిరుమల అడవుల్లో మొత్తం ఎన్ని చిరుత పులులు ఉన్నాయనే విషయం తెలియాల్సి ఉంది.

# నేడు, రేపు ఓటరు నమోదుకు ప్రత్యేక క్యాంపులు



- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 01, (మనం ప్రతినిధి): సెప్టెంబర్ 2, 3వ తేదీల్లో ఓటరు నమోదుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. 1.10.2023 నాటికి 18 ఏండ్లు నిండే యువతీ యువకులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 2, 3వ తేదీలు శని, ఆదివారాల్లో నిర్వహించనున్న ప్రత్యేక క్యాంపులల్లో ప్రతి ఓటరు తన ఓటును పరిశీలన చేసుకోవాలని చెప్పారు. తప్పులు లేని పారదర్శక ఓటరు జాబితా రూపకల్పనలో బాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపుల్లో ఏమైనా తప్పొప్పులుంటే ఓటరు నిర్ణిత ప్రోఫార్మాలో దరఖాస్తులు చేయాలని చెప్పారు.ప్రత్యేక శిబిరాలు నిర్వహణ రోజుల్లో జిల్లాలోని 1095 పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారులు ఓటరు జాబితాతో అందుబాటులో ఉంటారని తెలిపారు. కొత్తగా ఓటరు నమోదుకు ఫారం-6, సవరణలు, మార్పులు చేర్పులకు ఫారం 8, తొలగింపుకు ఫారం 7 ను ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఫారం 6,7 మరియు 8 ఫారాలు అన్ని పోలింగ్ కేంద్రాలలో బిఎల్ఓల వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో తమ పేరు ఉన్నది లేనిది, ఏవేవి తప్పులు ఉన్నాయా అన్నది చెక్ చేసుకోవాలన్నారు. స్థానిక బి ఎల్ ఓ లేదా ఓటర్ హెల్ప్ లైన్ మొబైల్ యాప్ ద్వారా కొత్తగా ఓటరు నమోదుకు ఫారం 6, సవరణలకు సంబంధించి ఫారం -8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అదే విధంగా చనిపోయిన ఓటర్ల పేరు తొలగింపుకు 7 వినియోగించాలని సూచించారు. ప్రత్యేక శిబిరాలను ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని, అర్హత గల ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. క్యాంపుల నిర్వహణపై రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్లకు అవగాహన కల్పించాలని చెప్పారు.

## నేడే చెన్నై షాపింగ్ మాల్ గ్రాండ్ ఓపెనింగ్

- ఖమ్మం గుమ్మాన వెలసిన అతిపెద్ద వస్త్ర, అభరణాల షోరూం
- ప్రారంభోత్సవానికి ప్రముఖ సినీ తార కృతి శెట్టి , మంత్రి అజయ్ కుమార్ రాక




ఖమ్మం, సెప్టెంబర్ 01, (మనం న్యూస్) : ఖమ్మం గుమ్మాన అతి పెద్ద వస్త్ర, అభరణాల షోరూం ది చెన్నయ్ షాపింగ్ మాల్ శనివారం ప్రారంభం కానుంది. ఖమ్మం బైపాస్ రోడ్‌లోని కొత్త బస్టాండ్ సమీ పంలో అధునాతన హంగులతో నిర్మించిన ది చెన్నై షాపింగ్ మాల్ అంగరంగ వైభవంగా ప్రారంభోత్సవం కానుంది. ప్రముఖ సినీ తార కృతి శెట్టి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేతుల మీదుగా 17 వ షోరూం ఆవిష్కృతం కానుంది. విశాలమైన పార్కింగ్, లెక్కకు మించి వెరైటీలు, సరికొత్త డిజైన్లతో మగువల మనసు దోచే పట్టు ఫ్యాన్సీ, కిడ్స్, మెన్స్ వేర్, సరి కొత్త డిజైన్లతో రూపొందించిన జ్యుయలరీ అతి తక్కువ ధరకే ఈ షాపింగ్ మాల్‌లో అందుబాటులో ఉన్నాయి. ఈ కార్యక్రమానికి ది చెన్నై షాపింగ్ మాల్ మేనేజింగ్ డైరెక్టర్ మర్రి వెంకటరెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మర్రి శిధర్ రెడ్డి, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్ది రాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డి, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ పలువురు నగర ప్రముఖులు, తదితరులు హాజరుకానున్నారు. ఖమ్మంలో అంగరంగ వైభవంగా చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ వేడుక శనివారం జరుగనున్న నేపథ్యంలో ఈ ప్రారంభ వేడుకకు అందరూ ఆహ్వానితులేనని, ఆదరించండి వస్త్ర, ఆభరణాలు కొనుగోలు చేయండని నిర్వాహ కదారులు కోరారు.

## వజ్రోత్సవ ముగింపు వేడుకలకు వెళ్లే వాహనాలను ప్రారంభించిన కలెక్టర్



ఖమ్మం, సెప్టెంబర్ 01, (మనం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం హైద్రాబాదులో అత్యంత్య ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ ముగింపు వేడుకలకు జిల్లా నుండి వెలుతున్న ప్రజా ప్రతినిధుల వాహనాలను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజుతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. శుక్రవారం హైద్రాబాదు నగరంలో నిర్వహిస్తున్న స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ ముగింపు వేడుకలకు వెలుతున్న ప్రజాప్రతినిధుల వాహనాలను జిల్లా పరిషత్ ఆవరణలో వారు జెండా ఊపి ప్రారంభించారు.

## భద్రాచలం గిరిజన గురుకుల బాలికకు ఎంబిబిఎస్ సీట్

- డాక్టరమ్మగా గిరి బిడ్డ



భద్రాచలం, సెప్టెంబర్ 01, (మనం న్యూస్): పేదింటి గిరి బిడ్డ డాక్టరమ్మ కాబోతోంది. సాధన చేస్తే సాధించలేనిది ఏదీ లేదు అన్న సూక్తి కి బాలిక నిలువుటద్దం. ఎంబీబీఎస్ సీటు సాధించి భళా అనిపించింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం, ముచ్చర్ల గ్రామానికి చెందిన కొట్టం వెంకన్న కుమార్తె కొట్టెం కుసుమాంజలి. భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో ఇంటర్ బైపీసీ కోర్స్ చదివింది. ఇంటర్లో 1000 మార్కులకు గాను 891 మార్కులు సాధించి ఇంటర్లో తన సత్తా చాటింది. డాక్టరు అవ్వాలన్నదే తన ఏకైక లక్ష్యంగా పెట్టుకొని 2023 నీట్ పరీక్షలకు హాజరైంది. ఈ పరీక్షలో 90.19 మార్కులు కైవసం చేసుకుని కాలోజీ నారాయణరావు యూనివర్సిటీ పరిధిలోని చల్మడ ఆనందరావు ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కరీంనగర్ కాలేజీలో ఎంబిబిఎస్ సీట్ పొందింది. దుమ్ముగూడెం మండలం కొర్సా లక్ష్మి తో పాటు, అనేకమంది భద్రాచలం గిరిజన గురుకులం కు చెందిన ఆడపిల్లలు ఐఐటి, ఎన్ఐటి సీట్లు సాధించి ఇప్పటికే తమ ప్రతిభ చాటగా, తాజాగా భద్రాచలం గిరిజన గురుకులం కళాశాలలో బైపిసి గ్రూపు చదివిన కొట్టెం కుసుమాంజలి ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ భద్రాచలం ఐటిడిఏ ఏపీవో జనరల్, ఇన్చార్జ్ ఆర్ సి ఓ శ్రీ డేవిడ్ రాజ్ ఎంతగానో ప్రశంసించారు. భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం దేవదాసు, స్టాప్, విద్యార్థినిలు బాలికను అభినందించారు.

## ఎమ్మెల్యే పర్యటన విజయవంతం

- నీరాజనం పలికిన ప్రజలు

అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 01(మనం న్యూస్): అశ్వారావుపేటలో భారీ 100 కారుల కాన్వెంట్‌తో మొదలైన ఎమ్మెల్యే ప్రచార యాత్ర శుక్రవారం విజయవతంమైంది. మండలంలోని అచ్చుతాపురం స్టేజి వద్ద నుంచి 100 కార్లతో భారీ ర్యాలీగా బయలుదేరిన అశ్వారావుపేట ఎమ్మెల్యే మేచ్చా నాగేశ్వరరావు అశ్వారావుపేట మండల వ్యాప్తంగా పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. నారాయణ పురం గ్రామపంచాయతీ నందు గల సీసీ రోడ్డుని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జల్లిపల్లి.శ్రీరామమూర్తి, జెడ్పీటీసీ చిన్నంసెట్టి.వరలక్ష్మి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు,బండి పుల్లారావు, జూపల్లి రమణారావు, మందపాటి మోహన్ రెడ్డి, సంకా. ప్రసాద్, తాడేపల్లి. రవి, చిన్నాంసెట్టి.వెంకట నరసింహం,కాసాని చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## 10 నుండి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

- 7 వరకు జరిగే ప్రజా ఆందోళన పోరాటాలలో పాల్గొనండి
- సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం




ఖమ్మం, సెప్టెంబర్ 1, (మనం న్యూస్): సెప్టెంబర్ 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను నిర్వహించాలని నిర్ణయించామనిసిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి ప్రభుత్వం పేదల నడ్డి విరిచే విధంగా నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతోందని ఆయన విమర్శించారు. ధరల నియంత్రణలో కేంద్రం పూర్తిగా విఫలం అవుతుందని అన్నారు. కార్పొరేట్ వ్యాపారవర్గానికి మేలు చేసే పద్ధతిలోనే కేంద్ర ప్రభుత్వ పాలన సాగుతోందని తెలిపారు, పేద, మధ్య తరగతి ప్రజల బాధలను, సమస్యలను, విధానాలను అమలు పరుస్తూనే, మరోవైపు ప్రమాదకర మతోన్మాద రాజకీయాలను ముందుకు తెస్తోందని తెలిపారు. దీనివలన ప్రజల మధ్య వైషమ్యాలు తీవ్రస్థాయిలో పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సైతం ప్రభుత్వం వివిధ వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపడం లేదని విమర్శించారు. సంక్షేమ పథకాల పేర ప్రచార ఆర్బాటాలు తప్పి, ప్రజల దైనందిన, దీర్ఘకాల సమస్యల పరిష్కారానికి అవసరమైన ప్రణాళికలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంలో విఫలమవుతోందని తెలిపారు. 10 నుండి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలుఈ నెల 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను తెలంగాణలోని ప్రతి పల్లెలో, పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. భూమి, భుక్తి, వెట్టి నుండి విముక్తి, ఆత్మ గౌరవ జీవనం వంటి నినాదాలతో జరిగిన చారిత్రిక పోరాటాన్ని రాష్ట్ర ప్రభుత్వం సైతం అధికారికంగా వారోత్సవాల పేరు మీద ప్రజలను వివరించాలని కోరారు. మన ప్రాంత ఘనమైన చరిత్రను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందని అన్నారు. సిపిఎం నిర్వహించే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో ప్రజలు విస్తృతంగా పాల్గొని, తమ పూర్వీకుల పోరాట త్యాగాలను స్మరించుకోవాలని, ఆ పోరాట స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలని ఆయన కోరారు. నాటి పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజలు ప్రస్తుత ప్రభుత్వాల దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు, రాష్ట్ర కమిటి సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, బండి రమేష్, చింతలచెర్వు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించాలి



ఖమ్మం, సెప్టెంబర్ 01, (మనం న్యూస్): పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించాలని, ప్రజలందరూ స్వచ్ఛందంగా మట్టి విగ్రహాలను ప్రతిష్టించే విధంగా ఉత్సవ కమిటీలు ప్రజలను చైతన్యపర్చి ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనపు ఏర్పాట్లపై శుక్రవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారులు, పోలీసు అధికారులు, స్తంభాద్రి ఉత్సవ కమిటీ బాధ్యులతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలకు మెరుగైన ఏర్పాట్లకై సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. వినాయకచవితి సందర్భంగా విగ్రహాలను ప్రతిష్టించి, నవరాత్రి ఉత్సవాల అనంతరం నిమజ్జనం చేసేందుకు, మండపాల ఏర్పాటుకు గాను పోలీస్, సౌండ్ స్టిమ్, లైటింగ్, తదితర వసతులకై ఆయా మండపాల, ఉత్సవ కమిటీ బాధ్యులు ముందస్తు గానే అనుమతి పొందాల్సి ఉంటుందని ఆయన అన్నారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణకై కేవలం మట్టి విగ్రహాలను ప్రతిష్టించే విధంగా ఉత్సవ కమిటీలు ప్రజలను చైతన్యపర్చి ప్రోత్సహించాలన్నారు. నగరంలోని మున్నేరు. ప్రకాష్నగర్ రెండు ప్రాంతాలలో గణేష్ నిమజ్జనం ఉంటుందని, అందుకనుగుణంగా ఆయా ప్రాంతాలకు విగ్రహాలను నిమజ్జనం కొరకు తరలించేందుకు ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా రూట్మ్యాప్ సిద్ధం చేయాలని, పోలీసు అధికారులకు కలెక్టర్ సూచించారు. నిమజ్జన ప్రాంతాలలో పారిశుధ్యం, త్రాగునీరు, లైటింగ్, బారికేడిరగ్, నిమజ్జన ప్లాట్ఫామ్స్ క్రేన్స్ తదితర ఏర్పాట్లను నగరపాలక సంస్థ ద్వారా చేపట్టాలని, నిమజ్జన ప్రదేశాలలో గజ ఈతగాళ్ళను సిద్ధం ఉంచాలని, అగ్ని ప్రమాదాల నివారణకై ముందస్తు చర్యలతో సిద్ధంగా ఉండాలని, మత్స్య, అగ్నిమాపక శాఖ అధికారులను అదనపు కలెక్టర్ సూచించారు. వినాయక విగ్రహాల మండపాల వద్ద అగ్నిప్రమాదాలు సంభవించకుండా తరచుగా తణిఖీ చేపట్టాలని అదేవిధంగా నిమజ్జన ప్రదేశాలలో సరిపడా లైటింగ్ను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. నిమజ్జనం రోజున 24 గంటల పాటు మద్యం షాపులను పూర్తిగా మూసివేయాలని, ఎక్సైజ్ శాఖాధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. నిమజ్జన ప్రాంతాలలో ప్రథమ చికిత్స కేంద్రాల ఏర్పాటు చేసి అంబులెన్స్లను అందుబాటులో ఉంచాలని వైద్యశాఖాధికారులకు సూచించారు. ఖమ్మం నగరంతో పాటు వైరా, సత్తుపల్లి, మధిర మున్సిపాలిటీ పరిధిలో నిమజ్జన ఏర్పాట్లను ముందుగా నే సిద్ధం చేయాలని మున్సిపల్ కమీషనర్లను ఆయన సూచించారు. సుడా చైర్మన్ బచ్చు విజయ్కుమార్ మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీల సహకారంతో మరింత మెరుగైన వసతులను కల్పించే విధంగా ఏర్పాట్లను చేపడ్తామన్నారు. ప్రజలందరూ మట్టి విగ్రహాలనే ప్రతిష్టించే విధంగా ప్రోత్సహిస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. విద్యుత్ శాఖ ఎస్.ఈ సురేందర్, జిల్లా రవాణా శాఖ అధికారి కిషన్రావు, నగరపాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ మల్లీశ్వరీ, మున్సిపల్ ఇ.ఇ కృష్ణలాల్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేంద్రరెడ్డి, డిప్యూటీ డిఎం.అండ్.హెచ్.ఓ డాక్టర్ సైదులు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి జయప్రకాష్, ఏసిపిలు గణేష్, రామానుజం, డివిజనల్ పంచాయితీ అధికారి పుల్లారావు, ఖమ్మం, కల్లూరు ఆర్.డి.ఓలు గణేష్, అశోకచక్రవర్తి, ఖమ్మం అర్బన్, రూరల్ తహశీల్దార్లు స్వామి, రామకృష్ణ, ఉత్సవ కమిటీ సభ్యులు కన్నం ప్రసన్న కృష్ణ, వినోద్ లాహోటి, దండా జ్యోతి రెడ్డి, డి.జయ్కిరణ్, దిలీప్ కుమార్, అల్లిక అంజయ్య తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్
- రెండో రోజుకు చేరిన సమ్మె



భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 01, (మనం ప్రతినిధి) : నేషనల్ హెల్త్ మిషన్ స్కీములో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ బేషరతుగా రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ధర్నా చౌకులో ఏర్పాటు చేసిన నిరసన శిభిరంలో అయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో కేసీఆర్ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తానని చెప్పి, నేటికీ దశబ్ద కాలం పూర్తవుతున్న ఒక్క ఉద్యోగుని కూడా పెర్మనెంట్ చేయలేదని అన్నారు, రాష్ట్రంలో సుమారుగా 16,000 మంది ఉద్యోగులు గత 23 సంవత్సరాలు నుండి పనిచేస్తూ చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పేద బడుగు బలహీన వర్గాలకు వైద్యం అందించడంలో వారి ప్రాణాలను కాపాడడంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.ఇప్పటికైనారాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పినట్టు నేషనల్ హెల్త్ మిషన్ పథకంలో పని చేస్తున్న ఉద్యోగులందర్నీ ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని హెల్త్ ఇన్సూరెన్స్ పదిలక్షలు కల్పించాలని, దురదుష్టవత్తు మరణించిన వారికి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ఈఎస్ఐ, పి.ఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృ0తం చేస్తామని హెచ్చరించారు, .ఈ కార్యక్రమంలో నేషనల్ హెల్త్ స్కీము కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీ యూసీ) జిల్లా ప్రధాన బుడిపెల్లి మధుకర్, సాధాలక్ష్మి,రాణి, గంగుభాయ్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన

మధిర, సెప్టెంబర్ 01 (మనం న్యూస్): తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ ద్వారా తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. మాలతీ జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి జిల్లా ఎయిడ్స్ లెప్రసీ కంట్రోల్ ప్రోగ్రాం అధికారిణి డా. ప్రవీణ ఆదేశాలు మేరకు సంపూర్ణ సురక్ష హెచ్ఐవి /ఎయిడ్స్ అవగాహన కార్యక్రమాలు హై రిస్క్ గ్రూపు ప్రాంతాల్లో చేపట్టే విధంగా శుక్రవారం పీహెచ్ సి దెందుకూరు వైద్యులు డాక్టర్ పృథ్వి రాజ్ నాయక్ ఆధ్వర్యంలో పీహెచ్ సి. ఎయిడ్స్ లెప్రసీ నోడల్ అధికారి లంకా కొండయ్య బృందం ఆధ్వర్యంలో దెందుకూరు రోడ్డులో ఉన్నవైకుంఠం కోల్ స్టోరేజ్‌లో పని చేస్తున్న శ్రీ కాకుళం కూలీ సహోదరులకు సంపూర్ణముగా హెచ్ఐవి /ఎయిడ్స్ దాని ప్రభావం వ్యాధి లక్షణాలు నివారణ మార్గాలు గురించి వివరించి ఎయిడ్స్ చిత్రపటాల ద్వారా అవగాహన పరిచి ప్రతి యువత హెచ్ఐవి /ఎయిడ్స్‌పై అవగాహన కల్గి ఉండాలి అని స్వచ్ఛందంగా రక్త పరీక్షలు చేసుకొనుటకు బిడియ పడకుండా ముందుకు రావాలి అని సూచించారు. ఈ కార్యక్రమం వైకుంఠం కోల్ స్టొరేజ్ యజమాన్యం, సూపర్ వైజర్, సిబ్బంది , అక్కడ పని చేసే కూలీలు వివిధ గ్రామాలు నుండి వచ్చిన రైతు సోదర్లు పాల్గొన్నారు.అనంతరం కొండయ్య చిరు వ్యాదులకు చికిత్స చేసి తగిన మందులు అందజేశారు.

## అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్



ఖమ్మం, సెప్టెంబర్ 01, (మనం న్యూస్) : జిల్లాలో ఆరు రోజుల పాటు నిర్వహించే అగ్నివీర్ రిక్రూట్మెంట్లో భాగంగా హాజరైన అభ్యర్థులకు నిర్వహించే ప్రక్రియను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ శుక్రవారం తెల్లవారుజామున సందర్శించి ఏర్పాట్లను, అభ్యర్థుల ఫిట్నెస్ పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మీ కల్నల్ కిట్స్ కె దాస్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి అర్బన్ తహశీల్దారు స్వామి ఉన్నారు.

## డాక్టర్ క్రాంతి కుమార్‌కి అరుదైన గౌరవం


- అమెరికాలో జరిగే సెమినార్‌కి ప్రత్యేక ఆహ్వానం



భద్రాచలం సెప్టెంబర్ 01, (మనం న్యూస్): భద్రాచలం పట్టణ వాస్త వ్యులైన డాక్టర్ క్రాంతి కుమార్‌కి అరు దైన గౌరవం దక్కింది. అక్టోబర్ నెలలో అమెరికాలో జరిగే కడియక్ సెమి నార్‌కి ప్రత్యేక ఆహ్వానం అందింది. భద్రాచలం వాస్తువులైన గేదెల శివ శంకర్ ప్రభావతి కుమారుడైన డాక్టర్ క్రాంతి కుమార్ కేరళ రాష్ట్రంలోని అమృత మెడికల్ కాలేజీలో కార్డియాక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. ఈ నేపథ్యంలో గుండెకి సంబంధించిన అనేక అంశాలపై వివిధ ప్రాంతాలలో వివిధ మెడికల్ క్యాంపస్‌లో జరిగే సెమినార్ క్యాంపియన్‌లో పాల్గొంటున్న సందర్భంలో అక్టోబర్ నెల చివర్లో అమెరికాలోని కాలిఫోర్నియాలో జరిగే సెమినార్కి ప్రత్యేక ఆహ్వానాని అందుకున్నారు. అరుదైన గౌరవాన్ని దక్కించుకున్న డాక్టర్ క్రాంతి కుమా ర్‌ని పట్టణ ప్రముఖులు తోటి వైద్యులు అభినందిస్తున్నారు. గతంలో డాక్టర్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో భద్రాచలం ఏజెన్సీ ప్రజలకు అనేక సందర్భాలలో ఉచిత మిడిల్ క్యాంపులు ఏర్పాటు చేసి పేదలకు వైద్యం అందించిన విషయం తెలిసిందే అంచెలు అంచెలుగా ఎదుగుతున్న క్రాంతి కుమార్ మరెన్నో విజయాలను అందిపుచ్చుకోవాలని భద్రాచలంవాస్తవ్యులు కోరుతున్నారు.

## డిడి కట్టేది గోరంత.. ఎత్తుకేల్లెది కొండంత

- డి.డి మాటున మట్టి మాఫియా



బూర్గంపహాడ్, సెప్టెంబర్ 01, (మనం న్యూస్): భద్రాది కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మడల పరిధిలో మొరంపల్లి బంజర గ్రామ పంచాయతీ లో సీతారామ ప్రాజెక్టు కాలువ నుండి డిడిల పేరుతో అక్రమార్కులు కొత్త దందాకి తెర తీశారు. సీతారామ ప్రాజెక్ట్ మట్టికి కొంత క్వాంటిటీ డి. డి కట్టి కొండలా ఉన్నా మట్టి గుట్టలు కరిగించేలా జెసిబిలు పెట్టి పదుల సంఖ్యలో లారీలతో, తోలకాలచేస్తున్నారు. దీనికి మండలంలో టేకుల చెరువు నకిరిపేట అడ్డగా మారింది...టైం అయిపోయిన డిడిలే చూపిస్తూ తమ ఇష్టం, అడ్డుకునే అధికారులు కానీ వ్యక్తులు గాని ఎవరూ లేరంటూ ప్రభుత్వానికి అధికారులకు అక్రమార్కులు సవాల్ విసరుతున్నారు. ఇంతలా అక్రమ మట్టి తోలకాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. మా వెనుక అధికారులు ఉన్నారు, మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు అని మట్టి అక్రమార్కులు బాహాటంగా మాట్లాడుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఇలాంటి మట్టి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# జమిలి ఎన్నికల దిశగా కేంద్రం అడుగులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1: జమిలి ఎన్నికలకు అడుగులు పడుతున్నా యి. ఒకే దేశం.. ఒకే ఎన్నిక అంటూ ఎన్నో ఏళ్లుగా బీజేపీ ఈ నినాదం వినిపిస్తోంది. జమిలీ ఎన్నికల నిర్వహణపై కసరత్తులు చేస్తోంది. సాధ్యా సాధ్యాలపై చాలా చర్చలు జరిపిన తరవాత చివరకు ఓ కీలక నిర్ణయం తీసుకుంది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ప్రత్యేకం గా ఓ ప్యానెల్‌ని ఏర్పాటు చేసింది. సెప్టెంబర్ 18 నుంచి 22 వరకూ ఐదు రోజుల పాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు పిలుపునిచ్చిన కేంద్రం.. జమిలి ఎన్నికలపై చర్చించేందుకు సిద్ధమవుతోంది. కోవింద్ నేతృత్వంలోని ఈ కమిటీలో రిటైర్డ్ జడ్జ్‌లు, మాజీ కేబినెట్ సెక్రటరీ, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తితో పాటు రిటైర్డ్ ఎలక్షన్ కమిషనర్, నిపుణులు ఉంటారు. ఈ ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. దీంతో పాటు మహిళా రిజర్వేషన్ బిల్, యునిఫామ్ సివిల్ కోడ్ బిల్‌నీ ప్రవేశపెట్టనున్నట్టు సమాచారం. అయి తే.. అధికారికంగా ఇప్పటి వరకూ ఎలాంటి ప్రకటన రాలేదు. ఇప్పటి వరకూ అసెంబ్లీ ఎన్నికలు, లోక్‌సభ ఎన్నికలు వేర్వేరుగా జరుగుతున్నా యి. సాధారణంగా రాష్ట్రాల్లో ప్రతి ఐదేళ్లకోసారి ఎన్నికలు జరుగుతాయి. ఒకవేళ ఈ ఒకే దేశం, ఒకే ఎన్నిక బిల్ పాస్ అయితే.. రాష్ట్రాలకు, లోక్ సభ నియోజకవర్గాలకు ఒకేసారి ఎన్నికలు జరుగుతాయి. ఈ బిల్ పాస్ అవ్వాలంటే కచ్చితంగా రాజ్యాంగ సవరణ తప్పనిసరి. లోక్‌సభ సభ్యు ల్లో 67శాతం మంది, రాజ్యసభ సభ్యుల్లో 67 శాతం మందితో పాటు రాష్ట్రాల అసెంబ్లీలో 50శాతం మంది సభ్యులు ఆమోదం తెలపాల్సి ఉంటుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభు త్వం లోక్‌సభ, శాసన సభల ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం కోసం ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ విధానం ఆచరణ సాధ్యమేనా? దీనిని అమలు చేయడానికి తీసుకోవలసిన చర్యలేమిటి? వంటి అంశా లను అధ్యయనం చేసేందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ దేశంలోని రాజకీయ పార్టీలతోనూ, రాష్ట్రాలతోనూ విస్తృత స్థాయిలో చర్చలు జరుపుతుంది. అయితే లోక్ సభ ఎన్నికలకు కొన్ని నెలల ముందు, వెనుకగా 13 రాష్ట్రాల శాసన సభల ఎన్నికలు జరగవలసి ఉంటుంది. కేంద్రం తీరుతో ఈ రాష్ట్రాల ఎన్నికలపై ప్రభావం పడుతుంది. 'ఒక దేశం ఒకేసారి ఎన్ని కలు' కోసం చట్టాన్ని తీసుకురావాలంటే శాసన పరిశీలన సంఘం ద్వా రా సిఫారసులను పొందవలసి ఉంటుంది. కానీ దీని కోసం ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేయడంతో కేంద్ర ప్రభుత్వం ఎంత పట్టుదలగా ఉందో అర్థమవుతోంది. ఈ నెల 18 నుంచి 22 వరకు జరిగే పార్లమెం టు ప్రత్యేక సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశం లేదని కొందరు చెప్తున్నారు. ఇప్పటికే దీనిని ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తుండ టంతో ఈ బిల్లు ఆమోదం పొందుతుందా అన్నది కూడా చూడాలి. లోక్ సభ ఎన్నికలు షెడ్యూలు ప్రకారం జరుగుతాయని అనుకుంటే, ఆంధ్ర ప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా, సిక్కిం శాసనసభల ఎన్నిక లు లోక్ సభ ఎన్నికలతోపాటే జరగవలసి ఉంది. కానీ ఛత్తీస్‌గఢ్, మధ్య ప్రదేశ్, మిజోరాం, తెలంగాణ, రాజస్థాన్ శాసన సభల ఎన్నికలు లోక్ సభ ఎన్నికల కన్నా ఐదు నెలల ముందుగానే జరగవలసి ఉంది. మరోవైపు హర్యానా, జార్ఖండ్, మహారాష్ట్ర, ఢిల్లీ శాసన సభల ఎన్నికలు లోక్ సభ ఎన్నికల అనంతరం 5 నుంచి 7 నెలల్లోగా జరగవలసి ఉంది. ఈ రాష్ట్రాలన్నిటితోనూ సంప్రదించి, లోక్ సభ ఎన్నికలతోపాటు శాసన సభల ఎన్నికల నిర్వహణకు ఒప్పించడం సాధ్యం కావచ్చు. కానీ మిగిలిన 15 రాష్ట్రాల పరిస్థితి వేరుగా కనిపిస్తోంది. వీటిలో కొన్ని రాష్ట్రాల శాసన సభల పదవీ కాలం ఒక ఏడాది నుంచి నాలుగేళ్ల వరకు ఉంది. ఉదాహరణకు, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో ఈ ఏడాదిలోనే ఎన్నికలు జరిగాయి. ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, అస్సాం రాష్ట్రాల్లో 2022లో ఎన్నికలు జరిగాయి. ఈ 15 రాష్ట్రాల్లో ఒకే పార్టీ ప్రభుత్వాలు లేవు. కొన్నిటిలో బీజేపీ, మరికొన్నిటిలో కాంగ్రెస్, ఇతర పార్టీలు, కూటములు అధికారంలో ఉన్నాయి. ఈ పార్టీలు ఇప్ప టికే వ్యతిరేకిస్తున్నాయి కాబట్టి అధికారాన్ని ముందుగానే వదులుకోవ డానికి ఇష్టపడే అవకాశం లేదు. 'ఒక దేశంఒకేసారి ఎన్నికలు' బిల్లు ఆ మోదం పొందాలంటే రాజ్యాంగ సవరణ తప్పనిసరి. దీనికి సంబంధి చిన బిల్లుకు పార్లమెంటులోని ఉభయ సభల్లోనూ మూడింట రెండొం తుల మంది ఎంపీల మద్దతు తప్పనిసరి. అంతేకాకుండా దేశంలోని 50 శాతం రాష్ట్రాలు దీనిని ఆమోదించాలి. కేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఖర్చు భారీగా తగ్గుతుందని కేంద్రం చెబుతోంది. అంతే కాకుండా ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు వీలవుతుందని వివరి స్తోంది. ఇదే సమయంలో యునిఫామ్ సివిల్ కోడ్ బిల్‌నీ ప్రవేశపెట్టా లని భావిస్తోంది మోదీ సర్కార్. ఎన్నికలకు ముందే ఈ హామీని నెరవేర్చుకోవా లని గట్టిగానే ప్రయత్నిస్తోంది. అయితే...దీనిపై ఇప్పటికే విపక్షాలు మండి పడుతున్నాయి. కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ జఅఅ బిల్‌పై స్పందించారు. కేంద్రం డ్రాఫ్ట్ బిల్ తీసుకొస్తోందని,ఈ బిల్‌పై పూర్తి స్థాయిలో చర్చ జరగాల్సిన అవసరముందని తేల్చి చెప్పారు. అందులో ఎలాంటి నిబంధనలున్నాయో ఎవరికీ తెలియదని, ఏ వర్గం వాళ్లు ఈ కోడ్ వల్ల నష్టపోతారన్నది చూడాల్సి ఉందని అన్నారు. ఇక మహిళా రిజర్వేషన్ బిల్ 90వ దశకం నుంచి పెండింగ్‌లో ఉంది. పార్ల మెంట్‌లో చాలా సందర్భాల్లో ఈ బిల్ ప్రవేశపెట్టినా...పాస్ అవ్వలేదు. అయితే...ఈ మధ్య మళ్లీ దీనిపై చర్చ మొదలైంది. ఎమ్మెల్సీ కవిత ఈ డిమాండ్‌తో ఢిల్లీలో ధర్నా కూడా చేపట్టారు. మొత్తంగా రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చే నివేదిక జమిలి ఎన్నికలకు కీలకం కానుంది.

### మొదట్లో జమిలీ ఎన్నికలే..

1967 వరకు భారతదేశంలో ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం ఆనవాయితీగా ఉండేది. నాలుగు సార్వత్రిక ఎన్నికలు ఈ విధంగానే జరిగాయి. 1968-69లో కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు ముందస్తుగా రద్దు చేయబడిన తర్వాత ఈ పద్ధతి ఆగిపోయింది. లోక్సభ కూడా మొదటిసారిగా 1971లో షెడ్యూల్ కంటే ఒక సంవత్సరం ముందుగా రద్దు చేయబడింది. ఆ తర్వాత మధ్యంతర ఎన్నికలు నిర్వహించారు.

## మోదీతో నడ్డా, షా కీలక భేటీ..

- గంటన్నరపాటు చర్చ..



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1: ప్రధాని నరేంద్ర మోదీ నివాసంలో కీలక భేటీ ముగిసింది. మోదీ నివాసంలో ప్రధానితో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా గంటన్నరపాటు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో తీసుకురావాల్సిన బిల్లుపై చర్చించినట్టు తెలుస్తోంది. అయితే, కేంద్రం ఈనెల 18 నుంచి 22వ తేదీ వరకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించనుంది. కాగా, ప్రత్యేక సమావేశాల్లో జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టనున్నట్టు బీజేపీ నేతలు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో జమిలి ఎన్నికల అంశంపై ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి స్పందించారు. ప్రస్తుతం కమిటీ మాత్రమే ఏర్పాటు చేశామని తెలిపారు. కమిటీ అందించిన రిపోర్టుపై చర్చలు ఉంటాయి. పార్లమెంట్ పరిపక్వమైనది, ఆందోళన పడవద్దు అని చెప్పారు. పార్లమెంట్ ప్రత్యేక సెషన్ ఎజెండాపై కూడా 3-4 రోజుల్లో తెలుపుతామని ఆయన చెప్పారు. భారత్ ప్రజాస్వామ్యానికి తల్లివంటిది అని ఆయన వ్యాఖ్యానించారు.

## భారత్ చరిత్ర సృష్టించింది

- చంద్రుడిని చేరుకున్నాం, త్వరలోనే సూర్యుడి దగ్గరికి చేరుకుంటాం..
- కేంద్ర హోం మంత్రి అమిత్ షా




న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1: భారత్ తొలి సోలార్ మిషన్ ఆదిత్య-ఎల్ 1 ప్రారంభానికి కౌంట్డౌన్లు ప్రారంభమవు తున్న వేళ.. కేంద్ర హోం మంత్రి అమిత్ షా శుక్రవారం మాట్లాడుతూ.. మనం చంద్రుడిని చేరుకున్నామని, త్వరలో సూర్యుని దగ్గరికి చేరుకుంటామని చెప్పారు. చంద్రుడి దక్షిణ ధ్రువ ప్రాంతంలో చంద్రయాన్-3 మిషన్లో భాగంగా ల్యాండర్ విజయవంతంగా ల్యాండింగ్ చేసి భారత్ చరిత్ర సృష్టించింది. చంద్ర మిషన్ చంద్రయాన్-3 సక్సెస్ తర్వాత అదే ఉత్సాహంతో ఇస్రో తొలి సౌర మిషన్ ఆదిత్య-ఎల్1 ప్రయోగం కోసం సిద్ధమైంది. 'మేం 75 ఏళ్లలో ఎన్నో విజయాలు సాధించాం. చంద్రుడిని చేరుకున్నాం, త్వరలోనే సూర్యుడి దగ్గరికి చేరుకుంటాం. అయితే ఇది సరిపోదు' అని అమిత్ షా 'మేరీ మాటీ మేరా దేశ్' కార్యక్రమంలో అన్నారు. ఆయన ఇంకా శాస్త్రవేత్తలను కొనియాడుతూ చంద్రయాన్-3 చంద్రుని దక్షిణ ధ్రువానికి చేరుకుందని చెప్పారు. చంద్రయాన్-3 చంద్రుని దక్షిణ ధృవానికి చేరుకుంది. అనేక రహస్యాలు ఇప్పుడు బట్టబయలు కానున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రతి వ్యక్తిని దేశ అభివృద్ధికి, దాని భవిష్యత్తుకు అనుసంధానించడం నాయకత్వం ఎదుర్కోవాల్సిన సవాలు అని ఆయన చెప్పారు.



## పెళ్లికి గుర్తింపు లేకున్నా ఆస్తికి హక్కుదారులే

- పుట్టిన పిల్లలకు చట్టబద్దత ఉంటుంది: సుప్రీం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1 : గుర్తింపు లేని పెళ్లి చేసుకున్న ప్పటికీ వారికి పుట్టిన పిల్లలకు.. తల్లితండ్రుల ఆస్తిలో వాటా ఇవ్వాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు తెలిపింది. వివాహేతర సంబంధంతో జన్మించిన సంతానానికి హిందూ చట్టాల ప్రకారం.. తల్లిదండ్రుల పూర్వీకుల ఆస్తిలో వాటా ఉంటుందా లేదా అనే అంశంపై దాఖలైన పిటిష్ప సుప్రీంకోర్టు శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది. చెల్లుబాటు కాని.. లేదా రద్దు చేయదగ్గ వివాహాల ద్వారా పుట్టిన పిల్లలు చట్టబద్ధమైన వారసులేనని కోర్టు తెలిపింది. అందువల్ల హిందూ వారసత్వ చట్టం కింద హిందూ అవిభాజ్య కుటుంబంలో తల్లిదండ్రులకు వచ్చే పూర్వీకుల ఆస్తిలో ఈ పిల్లలు కూడా వాటా పొందేందు కు హక్కు ఉంటుందని స్పష్టం చేసింది. 2011 నుంచి పెండిం గ్లో ఉన్న ఈ అభ్యర్థనపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఇటీవల విచారణ జరిపింది. చెల్లుబాటు కాని.. లేదా రద్దు చేయదగ్గ వివాహాల నుంచి పుట్టిన పిల్లలకు తల్లిదండ్రుల ఆస్తిలో హక్కు ఉంటుం దని నిబంధనలు స్పష్టంగా చెబుతున్నాయని ధర్మాసనం తెలిపింది. అయితే అలాంటి సంతతికి తల్లిదండ్రుల పూర్వీకుల ఆస్తిలో వాటా ఉండదంటూ గతంలో సుప్రీంకోర్టు వ్యక్తం చేసిన అభిప్రాయాలతో.. ఇప్పటి సీజేఐ ధర్మాసనం విభేదిం చింది. చెల్లుబాటు కాని.. లేదా రద్దు చేయదగ్గ వివాహాల ద్వారా పుట్టిన సంతానానికి.. తల్లిదండ్రులకు వారి పూర్వీకుల ద్వారా వచ్చిన వారసత్వ ఆస్తిలో వాటా పొందే హక్కు ఉంటుందని వెల్లడించింది.

## ఇండియా కూటమి దెబ్బకు ఎన్‌డిఎ ఔట్

- ముంబయిలో ఇండియా కూటమి కీలక నిర్ణయాలు..!
- ఉమ్మడి పోరాటానికి కూటమి నేతల సై
- ఉమ్మడిగా అభ్యర్థుల ఎంపికకు అన్ని పక్షాల అంగీకారం
- 13మంది సీనియర్ నేతలతో సమన్వయ కమిటీ ఏర్పాటు
- బలమైన మా కూటమిని ఢీకొనడం మోడీ తరం కాదు
- రాహుల్ గాంధీ



ముంబై, సెప్టెంబర్ 1 : ప్రతిపక్ష ఇండియా కూటమిని ఢీకొనడం ఎన్‌డిఎకు సాధ్యం కాదని కూటమి నేతలు ప్రకటించారు. జుడేగా భారత్, జీతేగా ఇండియా నినాదంతో ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని ఇండియా కూటమి నిర్ణయించింది. భాగస్వామ్య పార్టీల కమ్యూనికేషన్స్, మీడియా స్ట్రాటజీలను సమన్వయం చేసుకోవాలని, ఈ ప్రచార కార్యక్ర మాలను స్థానిక భాషల్లో నిర్వహించాలని నిర్ణయించింది. దేశవ్యాప్తంగా బహిరంగ సభలను నిర్వహించాలని నిర్ణయించింది. ఈమేరకు ముంబై సమావేశాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంది. 13 మంది సభ్యులతో కేంద్ర సమన్వయ కమిటీని ఏర్పాటు చేసింది. రానున్న లోక్ సభ ఎన్నికల్లో ఉమ్మడిగా పోటీ చేయాలని, భాగస్వామ్య పార్టీల మధ్య సీట్ల పంపకాలపై చర్చలను తక్షణమే ప్రారంభించాలని నిర్ణయించింది. ఇండియా కూటమి సమన్వయ కమిటీని శుక్రవారం ప్రకటించింది. కాంగ్రెస్ ప్రధాన కార్యద ర్శి కేసీ వేణుగోపాల్, ఎన్‌సీపీ చీఫ్ శరద్ పవార్, తమిళనాడు ముఖ్యమం త్రి, డీఎంకే చీఫ్ ఎంకే స్టాలిన్, శివసేనయూబీటీ నేత సంజయ్ రౌత్, ఆర్జేడీ నేత, బిహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్, టీఎంసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ, ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా, సమాజ్‌వాదీ పార్టీ నేత జావేద్ ఖాన్, జేడీయూ నేత లలన్ సింగ్, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్, సీపీఐ నేత డీ రాజా, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా, పీడీపీ చీఫ్ మెహబూబా ముఫ్తీ ఈ కమిటీలో సభ్యులుగా నియ మితులయ్యారు. ఈ కమిటీకి కన్వీనర్‌ను ప్రకటించలేదు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో సాధ్యమైనంత వరకు ఉమ్మడిగా పోటీ చేయాలని ఈ సమావేశాల్లో తీర్మానించారు. సీట్ల పంపకాలను ఇచ్చి, పుచ్చుకునే పద్ధతి లో సాధ్యమైనంత త్వరగా, ఈ నెలాఖరుకల్లా పూర్తి చేయాలని ఈ తీర్మా నంలో పేర్కొన్నారు. అక్టోబరు 2నాటికి మేనిఫెస్టోను సిద్ధం చేయాలని టీఎంసీ చీఫ్ మమత బెనర్జీ ఈ సమావేశంలో కోరారు. అయితే ఈ కూటమి లోగో, అధికార ప్రతినిధుల నియామకాలు జరగవలసి ఉంది. ఇండియా కూటమి పక్షాల మొదటి సమావేశం పాట్నాలో, రెండో సమావేశం బెంగళూరులోనూ జరిగిన సంగతి తెలిసిందే. ఇకపై కూటమి తీసుకునే నిర్ణయాలతో పాటు అనుసరించాల్సిన వ్యూహాలను ఈ కమిటీ యే ఖరారు చేస్తుంది. ప్రచార వ్యూహాలు, జాతీయ స్థాయి అజెండాలనూ త్వరలోనే ప్రకటించనున్నారు. అయితే.. కన్వీనర్ పేరుని మాత్రం ఇంకా ప్రకటించలేదు. నిజానికి కన్వీనర్ పేరుతో పాటు లోగో కూడా లాంఛ్ చేస్తారని అంతా భావించారు. మీటింగ్ ప్లాన్‌లోనూ ఈ అంశాలున్నాయి. కానీ...చివరి నిముషంలో ప్లాన్ మారిపోయినట్టు సమాచారం. సీనియర్ నేతల సూచనలు, సలహాల వల్ల అప్పటికప్పుడు ప్రణాళికలు మార్చినట్టు తెలుస్తోంది. 14 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసినట్టు ఉద్ధవ్ థాక్రే శివసేన నేత సంజయ్ రౌత్ వెల్లడించారు. ఇక ఈ భేటీలో మూడు కీలక తీర్మానాలు చేసింది కూటమి. లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేసేందుకు అన్ని పార్టీలు అంగీకారం తెలిపినట్టు కూటమిలోని కీల క నేతలు ప్రకటించారు. ఈ నెల మూడో వారం నుంచి ర్యాలీలు చేయాల ని నిర్ణయించారు. ప్రజాసమస్యలపై పోరాడడమే తమ ఉద్దేశమని కాంగ్రె స్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వెల్లడించారు. సీట్‌ల షేరింగ్‌పై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఇచ్చిపుచ్చుకునే ధోరణిలోనే సీట్ల సర్దుబాటు జరుగుతుందని స్పష్టం చేశారు. 'లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని తీర్మానించాం. ఈ నెల మూడో వారం నుంచి ర్యాలీలు చేపట్టనున్నాం. సీట్‌ల షేరింగ్‌పై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం. ఈ విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తపడాలని నిర్ణయించుకున్నాం. ప్రజాసమస్యలపై పోరాటం చేయడమే మా లక్ష్యం. జుడేగా భారత్, జీతేగా ఇండియా నినాదంతో ప్రజల్లోకి వెళ్లనున్నాం అని మల్లికార్జున్ ఖర్గే అన్నారు. బీజేపీని కూటమి ఓడించడం ఖాయం అని తేల్చి చెప్పారు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ. ఈ బలమైన శక్తిని ఢీకొట్టడం మోదీ తరం కాదని స్పష్టం చేశారు. అదానీ వ్యవహారంపై విచారణ జరిపి తీరాలని డిమాండ్ చేశారు. 'విపక్షాలన్నీ ఒక్కటైతే బీజేపీ ఎన్నికల్లో విజయం సాధించడం అసాధ్యం. బీజేపీని ఓడించడానికి పక్కా ప్లాన్‌తో ఉన్నాం. ఇప్పటికే కో ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేశాం. త్వరలోనే సీట్ షేరింగ్ విషయంలోనూ స్పష్టత వస్తుంది. విపక్ష కూటమి బీజేపీని ఓడిస్తుందన్న నమ్మకం ఉందని రాహుల్ గాంధీ అన్నారు.

## దేశం నియంతృత్వం వైపు వెళుతోంది

ముంబై, సెప్టెంబర్ 1 : ఈనెల 18 నుంచి 22 వరకూ పార్లమెంటు ప్రత్యేక సమావేశానికి ప్రధానమంత్రి మోదీ ప్రభుత్వం పిలుపునివ్వడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శుక్రవారం నిలదీశారు. మణిపూర్ తగులబడుతుంటే పార్లమెంటు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయలేదని ఎద్దేవా చేశారు. ఈ దేశం నియంతృత్వం దిశగా పయనిస్తోందని అన్నారు. ఈరోజు, ప్రతిపక్షాలను మాటమాత్రంగా కూడా అడక్కుండా పార్లమెంటు ప్రత్యేక సమావేశానికి పిలుపునిచ్చారు. మణిపూర్ తగులబడు తున్నప్పుడు కానీ, కోవిడ్ మహమ్మారి సమయంలో కానీ, చైనా అంశం, పెద్దనోట్ల రద్దు నిర్ణయం, వలస కార్మికులకు సంబంధించిన అంశాలపై ఒక్కసారి కూడా పార్లమెంటు ప్రత్యేక సమావేశం ఎందుకు ఏర్పాటు చేయలేదని అని ముంబైలో జరిగిన ఇండియా కూటమి సమావేశానంతరం మీడియాతో మాట్లాడుతూ ఖర్గే అన్నారు. ఏ ఎజెండాతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారో తనకు తెలియదని, దేశాన్ని నడిపే పద్ధతి మాత్రం ఇది కాదని ఆయన చురకలు వేశారు. క్రమంగా మనం నియంతృత్వం వైపుకు పయనిస్తున్నామన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎప్పుడూ పేదల కోసం పనిచేయలేదని, నిరుద్యోగం, ఇంధనం ధరలు, ప్రజాసంక్షేమ అంశాలపై పోరాటమే 'ఇండియా' కూటమి ఉద్దేశమని ఖర్గే చెప్పారు. దీనికి ముందు, పార్లమెంటరీ వ్యవహారల మంత్రి ప్రహ్లాద్ జోషి ఐదురోజుల పాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్టు గురువారం ప్రకటించారు. అయితే, సమావేశాల ఎజెండా మాత్రం ఆయన వెల్లడించలేదు.

# జమిలి ప్రయత్నాలపై విపక్షాల ఫైర్

- కేంద్రం తీరును తప్పు పట్టిన పులువురు నేతలు
- బీజేపీ రాజకీయాలపై ఘాటు విమర్శలు

ముంబై, సెప్టెంబర్ 1 : ఒకే దేశం ఒకే ఎన్నిక అంశం రాజకీయాల్లో మరోసారి అలజడి రేపింది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఇప్పటికే ఓ కమిటీ ఏర్పాటైంది. సాధ్యాసాధ్యాలపై ఎవరి వాదన వాళ్లు వినిపిస్తున్నా విపక్షాలు మాత్రం బీజేపీపై తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. లోక్‌సభ ఎన్నికలు ముందుగా నిర్వహించాలన్న కుట్రతోనే బీజేపీ ఈ నిర్ణయం తీసుకుందని మండి పడుతున్నాయి. కేంద్ర నిర్ణయంపై శివసేన ఎంపీ సంజయ్ రౌత్ తీవ్రంగా స్పందించారు. దేశం ఒక్కటిగానే ఉందని, అలాంట ప్పుడు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ని ఇలా రాజకీయాల్లోకి లాగడం సరికాదని మరి కొందరు విపక్ష నేతలు విమర్శిస్తున్నారు. డబ్బు ఆదా అవుతుందనే వాదన వినిపించి తప్పుదోవ పట్టిస్తున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నారు. 'దేశమంతా ఒక్కటే. ఎప్పుడూ ఒక్కటిగానే ఉంటుంది. ఈ ఇంటిగ్రిటీని ఎవరూ ప్రశ్నించలేదు కదా. అలాంటప్పుడు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఏముంది..? మాకు కావాల్సింది పారదర్శకమైన ఎన్నికలు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం కాదు. కేవలం పారదర్శకతను పాటించకుండా ఉండేందుకే ఇలా జమిలి ఎన్నికల ప్రస్తావన తీసుకొచ్చారు. ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని సంజయ్ రౌత్ అన్నారు. శివసేన నేత అనిల్ దేశాయ్ కూడా జమిలి ఎన్నికలపై మండి పడ్డారు. రాజకీయ పార్టీలతో పూర్తి స్థాయిలో చర్చించిన తరవాతే తుది నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్ కాన్సెప్ట్‌పై రాజకీయ పార్టీలతో కచ్చితంగా చర్చించాలి. అందరి అభిప్రాయాలు సేకరించాలి. పూర్తిస్థాయిలో డిబేట్ జరగాలి. అప్పుడు కానీ తుది నిర్ణయం తీసుకోవడానికి వీల్లేదన్నారు. కాంగ్రెస్ నేత ఆరిఫ్ నసీమ్ ఖాన్ ఈ నిర్ణయాన్ని ఖండించారు. మాజీ రాష్ట్రపతిని రాజకీయాల్లోకి లాగడం సరికాదని తేల్చి చెప్పారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ని రాజకీయాల్లోకి లాగడమేంటి..? ఇలాంటి కమిటీకి ఆయనను చీఫ్‌గా చేయడం సరికాదని కాంగ్రెస్ నేత ఆరిఫ్ నసీమ్ ఖాన్ అన్నారు. నేత మహువా మంజీ కూడా జమిలి ఎన్నికలపై స్పందించారు. డబ్బు ఆదా అవుతోందని వాదిస్తున్న వాళ్లంతా ప్రస్తుత ప్రభుత్వం తమ ప్రచారం కోసం ఎంత ఖర్చు పెడుతోందో గమనించాలని అన్నారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఖర్చు ఆదా అవుతుందని కొందరు చెబుతున్నారు. కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం తమ ప్రచారం కోసం ఎంత ఖర్చు పెడుతున్నారో గమనించాలి. ఈ నిర్ణయం వల్ల స్థానిక పార్టీలకు నష్టం తప్పదు. పెద్ద పార్టీలన్నీ కలిసి చిన్న పార్టీలను నియంత్రించే ప్రమాదముందన్నారు.





# అనవసరంగా ఎంపిక చేశారు: గంభీర్

న్యూఢిల్లీ: టీమిండియా పేస్ ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్‌ను ఆసియాకప్‌కు ఎంపిక చేయడాన్ని మాజీ ఓపెనర్, బీజేపీ ఎంపీ గౌతమ్ గంభీర్ తప్పు బట్టాడు. శార్దూల్ ఠాకూర్ను ఎంపిక చేసి సెలెక్టర్లు పెద్ద తప్పు చేశారని అభిప్రాయ పడ్డాడు. శార్దూల్ ఠాకూర్ అరకొర ఆటగాడని, హార్దిక్ పాండ్యాకు బ్యాకప్‌గా అతను పనికిరాడని చెప్పాడు. శార్దూల్ ఠాకూర్కు బదులు శివమ్ దూబేను ఎంపిక చేయాల్సిందని అభిప్రాయపడ్డాడు. ఆసియాకప్ 2023 నేపథ్యంలో ఓ చానెల్ చర్చా కార్యక్రమంలో పాల్గొన్న గంభీర్.. శార్దూల్ ఠాకూర్ను కించపరిచేలా మాట్లాడాడు. 'శార్దూల్ ఠాకూర్ అరకొర ఆటగాడు. అతను హార్దిక్ పాండ్యాకు ఏ విధంగానూ బ్యాకప్ కాదు. హార్దిక్ లేని లోటును ఏ మాత్రం తీర్చలేడు. శార్దూల్‌కు బదులు శివమ్ దూబేను సెలెక్టర్లు ఎంపిక చేయాల్సింది. శివమ్ దూబే సూపర్ ఫామ్లో ఉన్నాడు. ఐపీఎల్లో చాలా మ్యాచ్లను తన బ్యాటింగ్తో గెలిపించాడు. సునాయసంగా సిక్సర్లు బాదగలడు. హార్దిక్ పాండ్యాకు అలాంటి ఆట గాడిని బ్యాకప్గా తయారు చేసుకోవాలి. శార్దూల్ ఠాకూర్కు వన్డే ప్రపంచకప్ ఆడేంత సీన్ లేదు. అప్పుడప్పుడు ఆడపా దడపా మ్యాచ్లు గెలిపించినా.. హార్దిక్ పాండ్యాలా మ్యాచ్ విన్నర్ అయితే కాదు.'అని గంభీర్ చెప్పుకొచ్చాడు. అయితే ఉద్దేశపూర్వకంగా శార్దూల్ ఠాకూర్ను తక్కువ చేసే ప్రయత్నం గంభీర్ చేస్తున్నాడని అభిమానులు ఆరోపిస్తున్నారు. గతంలో శార్దూల్ ఠాకూర్తో గంభీర్ గొడవపడ్డాడని, ఆ విషయాన్ని మనసులో పెట్టుకొని అతనిపై అనవసర వ్యాఖ్యలు చేస్తున్నాడని అభిమానులు గుర్తు చేస్తున్నారు. 2015 రంజీ ట్రోఫీ సందర్భంగా గంభీర్, శార్దూల్ ఠాకూర్ మైదానంలో గొడవపడ్డారు. 441 పరుగుల భారీ లక్ష్యఛేదనకు దిగిన ఢిల్లీ, 100 పరుగులు కూడా చేయకుండా 4 వికెట్లు కోల్పోయింది. ఢిల్లీ కెప్టెన్గా ఉన్న గౌతమ్ గంభీర్ను ముంబై బౌలర్ అయిన శార్దూల్ ఠాకూర్ ఎల్బీడబ్ల్యూగా ఔట్ చేశాడు. గంభీర్ వికెట్ తీసిన ఆనందంలో కుర్రాడైన శార్దూల్ గట్టిగా అరుస్తూ సంబరాలు చేసుకోగా.. గంభీర్ సహించలేక పోయాడు. అతనిపై బ్యాట్ లేపుతూ దూసుకెళ్లగా.. శార్దూల్ కూడా ధీటుగా బదులిచ్చాడు. దాంతో వాగ్వాదం చోటు చేసుకోగా అంపైర్లు, ఇతర ఆటగాళ్లు జోక్యం చేసుకొని గంభీర్కు సర్దిచెప్పి బయటకు పంపించారు. ఈ గొడవను మనసులో పెట్టుకొనే అవకాశం వచ్చినప్పుడల్లా గంభీర్.. అతన్ని విమర్శిస్తున్నాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.

## భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌కు సమయం ఆసన్నం

హైదరాబాద్: ఎప్పుడెప్పుడా? అని ఎదురు చూస్తున్న భారత్-పాకిస్థాన్ మ్యాచ్కు సమయం ఆసన్నమైంది. మరో 24 గంటల్లో ఈ హైఓల్టేజ్ సమరానికి తెరలేవనుంది. దాయాదుల సమరం కోసం యావత్ క్రికెట్ ప్రపంచం ఆసక్తిగా ఎదురు . ఇప్పటికే పాకిస్థాన్.. పసికూన నేపాల్‌పై భారీ విజయం సాధించి రెట్టించి ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతోంది. మరోవైపు భారత్ సైతం విజయంపై పట్టుదలతో ఉంది. బలబలాల పరంగా ఇరు జట్లు సమఉజ్జీలుగా ఉన్నాయి. అయితే పాకిస్థాన్ టీమ్ సమతూకంగా కనిపిస్తోంది. బ్యాటింగ్, బౌలింగ్‌తో పాటు ఆల్రౌండర్లు సూపర్ ఫామ్లో ఉన్నారు. అఫ్గానిస్థాన్‌తో వన్డే సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన ఆ జట్టు.. నేపాల్ను చిత్తు చేసింది. ఈ క్రమంలోనే పాకిస్థాన్ బలంగా కనిపిస్తోందని, భారత బ్యాటర్లు ఇబ్బందులు తప్పవని ఆ దేశ మాజీ క్రికెటర్లు హెచ్చరిస్తున్నారు. టీమిండియా కూడా పటిష్టంగా ఉందని, ఎంతటి బౌలర్ను అయినా చెడుగుడు ఆడే బ్యాటర్లు ఉన్నారని భారత మాజీ క్రికెటర్లు విశ్లేషిస్తున్నారు. షాహీన్ షా అఫ్రిదీ, నసీమ్ షా, హారీస్ రౌఫ్ లాంటి బౌలర్లకు కోహ్లీ ఒక్కడే సరిపోతాడని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆసియాకప్ జట్టు ప్రకటన సందర్భంగా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. షాహీన్ షా అఫ్రిదీ, నసీమ్ షా, హారీస్ రౌఫ్లను కోహ్లీ చూసుకుంటాడని అగార్కర్ చమత్కరించాడు. పాకిస్థాన్ ఆటగాళ్లు సైతం మా సింహ స్వప్నం విరాట్ కోహ్లీనే.. అతన్ని ఔట్ చేస్తే తమదే విజయమని అభిప్రాయపడుతున్నారు. అయితే గత రికార్డులను పరిశీలిస్తే విరాట్ కోహ్లీ కంటే కెప్టెన్ రోహిత్ శర్మకే పాకిస్థాన్‌పై మెరుగైన రికార్డు ఉంది. ఇప్పటి వరకు భారత్-పాక్ మధ్య జరిగిన మ్యాచ్లో విరాట్ కోహ్లీ 48.72 సగటుతో 536 పరుగులు చేశాడు. ఇందులో రెండేసి సెంచరీలు, హాఫ్ సెంచరీలు ఉన్నాయి. కానీ రోహిత్ శర్మ 51.42 సగటుతో 720 పరుగులు చేశాడు. ఇందులో 6 హాఫ్ సెంచరీలతో పాటు రెండు సెంచరీలు ఉండటం గమనార్హం. కోహ్లీ కంటే రోహిత్ శర్మకే మెరుగైన రికార్డు ఉందని, శనివారం జరిగే మ్యాచ్‌లో పాక్ ఆటగాళ్లకు చుక్కలు చూపిస్తాడని ఫ్యాన్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. టీ20 వరల్డ్ కప్ 2021, 22లో రోహిత్ విఫలమయ్యాడని తక్కువ అంచనా వేస్తే మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిస్తున్నారు.

# టీమిండియా కాంబినేషన్‌పై రోహిత్ శర్మ కామెంట్స్..

కాండీ(శ్రీలంక): యావత్ క్రికెట్ ప్రపంచం ఎంతో ఆసక్తికగా ఎదురు చూస్తున్న హై ఓల్టేజ్ సమరానికి రంగం సిద్ధమైంది. మరో 20 గంటల్లో ఈ ఆసక్తికర సమరానికి తెరలేవనుంది. ఆసియాకప్ 2023లో భాగంగా శనివారం దాయాదీ దేశాలు భారత్, పాకిస్థాన్ తలపడనున్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ నేపథ్యంలో శుక్రవారం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మీడియాతో మాట్లాడాడు. ఈ మ్యాచ్కు సంబంధించి అడిగిన అన్ని ప్రశ్నలకు ఓపికగా సమాధానం చెప్పాడు. ఈ క్రమంలోనే పాక్తో బరిలోకి దిగబోయే టీమిండియా కాంబినేషన్‌పై స్పందించాడు. ఆసియాకప్ తమ ఆటగాళ్ల ఫిట్‌నెసుకు పరీక్ష కాదని స్పష్టం చేశాడు. ఈ టోర్నీ కోసం తమ జట్టు అద్భుతంగా ప్రిపేర్ అయ్యిందని, ప్రాక్టీస్ క్యాంప్లోనే ఆటగాళ్ల ఫిట్నెస్ను పరీక్షించామని తెలిపాడు. నేటి మ్యాచ్ కోసం తమ మదిలో చాలా కాంబినేషన్స్ ఉన్నాయని, కాండీ వేదికగా బంగ్లాదేశ్-శ్రీలంక మధ్య జరిగిన మ్యాచ్ ఫలితాన్ని దృష్టిలో పెట్టుకొని టీమ్ కాంబినేషన్ను ఎంపిక చేస్తామన్నాడు. జస్ప్రీత్ బుమ్రా పూర్తి ఫిట్ నెస్ సాధించి బౌలింగ్ చేయడం సంతోషంగా ఉందని రోహిత్ చెప్పుకొచ్చాడు. 'మాకు చాలా కాంబినేషన్స్ అందుబాటులో ఉన్నాయి. గురువారం జరిగిన మ్యాచ్ ఆధారంగా టీమ్ కాంబినేషన్‌ను నిర్ణయిస్తాం. మా బ్యాటింగ్ లైనప్లో అనుభవం కలిగిన ఆటగాళ్లు ఉన్నారు. ఆసియాకప్ చాలా పెద్ద టోర్నీ. ఎంతో చరిత్ర ఉంది. ఈ టోర్నీ మాకు ఫిట్నెస్ టెస్టు కాదు. గతవారం జరిగిన ప్రాక్టీస్ క్యాంప్లోనే ఆటగాళ్ల ఫిట్నెస్ను పరీక్షించాం. జస్ప్రీత్ బుమ్రా రీఎంట్రీ ఇవ్వడం సంతోషంగా ఉంది. అతని రాక మా జట్టుకు శుభ సూచకం. ఈ ఆసియాకప్లో భారత్-పాకిస్థాన్ ఫైనల్ మ్యాచ్ ఆడుతాయని ఆశిస్తున్నా. తుది జట్టు ఎంపికలో ఎవర్ని తీసుకోవాలనే తలనొప్పి ఉండటం మంచిదే. సత్తా కలిగిన ఆటగాళ్లు జట్టులో ఉండటం కలిసొచ్చేదే. వన్డే ఫార్మాట్కు తగ్గట్లు మేం ఆడాల్సి ఉంది. దూకుడుగా ఆడటం ముఖ్యమే. కానీ అదేసమయంలో పరిస్థితులకు తగ్గట్లు ఆడాల్సి ఉంటుంది. పాకిస్థాన్ అసాధారణమైన జట్టు. ఎంతో కష్టపడి నెంబర్ వన్ స్థానంలో నిలిచారు. వారితో ఆడటం మాకు అతిపెద్ద సవాలే. ఆసియాకప్ కోసం మేం అన్ని విధాలుగా సిద్ధమయ్యాము. ప్రాక్టీస్ క్యాంప్లో మా లోపాలను గుర్తించి సరిదిద్దుకున్నాం. అత్యుత్తమ క్రికెట్ ఎవరు ఆడితే వారినే విజయం వరిస్తుంది. అంతేకానీ టాస్ పాత్ర ఏం ఉండదు. ఈ ఆసియాకప్లో అయితే టాస్ అస్సలు కీలకం కాదు. జట్టుతరపున మెరుగ్గా ఆడటం.. మెరుగైన స్థితిలో నిలపడమే నా బాధ్యత.




నేనెప్పుడూ జట్టు విజయం కోసం ఆడుతాను. గత కొన్నేళ్లుగా నేను హై రిస్క్ అప్రోచ్తో బ్యాటింగ్ చేశాను. పరిస్థితులకు తగ్గట్లు ఆడటం కూడా నాకు తెలుసు. ఏది ఏమైనా నా జట్టును మంచి స్థితిలో నిలపడమే నా పని. నేను మంచి రిథమ్లో ఉంటే.. నా వికెట్ను అస్సలు పారేసుకోను. వన్డేల్లో పరిస్థితులకు తగ్గట్లు ఆడాల్సి ఉంటుంది. టీ20ల్లో ఇది అవసరం లేకపోయినా.. వన్డేల్లో మాత్రం తప్పనిసరి. మా జట్టులో షాహిన్, నసీమ్, హ్యారీస్ రౌఫ్ లేరు. మాకు అందుబాటులో ఉన్నవారితోనే మేం ప్రిపేరయ్యాం. వాళ్లంత కూడా నాణ్యమైన బౌలర్లే. మా అనుభవాన్ని ఉపయోగించి పాక్ బౌలర్లను ఎదుర్కొంటాం.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

మనం సినిమా
manamcinema

## నేడు సంధ్య 35ఎంఎంలో ఓజీ గ్లింప్స్ లాంచ్ ఈవెంట్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో, యంగ్ అండ్ టాలెంటెడ్ డైరెక్టర్ సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న గ్యాంగ్ స్టర్ డ్రామా ఓజీ (ఒరిజినల్ గ్యాంగ్ స్టర్). డివివి దానయ్య ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ చిత్రానికి మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందిస్తున్నారు. పవర్ పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు (సెప్టెంబర్ 2)న మేకర్స్ ఫ్యాన్స్‌కి గట్టి ట్రీట్ ఇచ్చేందుకు రెడీ అయ్యారు. నేడు సంధ్య 35ఎంఎంలో ఓజీ గ్లింప్స్ లాంఛ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా ప్లాన్ చేశారు. ఫ్యాన్స్‌కి ఇది సూపర్ ట్రీట్ అని చెప్పాలి. నేడు ఉదయం 9:30 గంటలకి గ్లింప్స్‌ను లాంఛ్ చేయనున్నారు. అయితే ఆన్లైన్‌లో 10:35 గంటలకు రిలీజ్ చేయనున్నారు మేకర్స్. ఈ హంగ్రీ చీతా కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, శ్రియా రెడ్డిలు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




## స్విమ్మింగ్‌పూల్‌లో సామ్ రిలాక్స్..

టాలీవుడ్ స్టార్ నటి సమంత ప్రస్తుతం ఫారెన్ ట్రిప్‌ను ఎంజాయ్ చేస్తోంది. ఇటీవలే 'ఇండియా డే పరేడ్' కోసం న్యూయార్క్ వెళ్లిన సామ్.. ప్రస్తుతం అక్కడే ఉంటోంది. ఈ సందర్భంగా ఖుషి చిత్రాన్ని ప్రామోట్ చేస్తోంది. తాజాగా సామ్ కాలిఫోర్నియాలో ఉంది. అక్కడి వాతావరణాన్ని ఆస్వాదిస్తోంది. తన విలువైన సమయాన్ని ప్రకృతితో గడుపుతోంది. ఈ మేరకు ఫొటోలను పంచుకుంది. ఫొటోల్లో సామ్.. స్విమ్మింగ్ పూల్లో రిలాక్స్ అవుతూ కనిపించింది. ప్రస్తుతం ఈ పిక్స్ నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మరోవైపు విజయ్ దేవరకొండతో కలిసి సమంత నటించిన 'ఖుషి' చిత్రం నిన్న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా తెరెక్కిన ఈ చిత్రానికి నిన్ను కోరి, మజిలీ ఫేం శివ నిర్వాణ దర్శకత్వం వహించారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ తెరకెక్కించిన ఈ మూవీ తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైంది. ఈ చిత్రంలో సచిన్ ఖడేకర్, మురళీ శర్మ, లక్ష్మి, అలీ, రోహిణి, వెన్నెల కిశోర్, రాహుల్ రామకృష్ణ, శ్రీకాంత్ అయ్యంగార్, కన్నడ యాక్టర్ జయరాం, శరణ్య ప్రదీప్ కీలక పాత్రలు పోషించారు. సామ్.. ఖుషితోపాటు బాలీవుడ్ హీరో వరుణ్ ధావన్తో కలిసి 'సిటాడెల్' అనే వెబ్‌సిరీస్‌లో కూడా నటించింది. ఆ సిరీస్ కూడా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది.








## 'జైలర్' సక్సెస్.. రజనీకి రూ.100 కోట్ల చెక్ ఇచ్చిన మారన్..?

సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటించిన పాన్ ఇండియా చిత్రం జైలర్. తమన్నా, రమ్యకృష్ణ కథానాయికలుగా నటించిన ఈ సినిమా బ్లాక్‌బస్టర్ హిట్ సాధించింది. అనిరుధ్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని కళానిధి మారన్ నిర్మించాడు. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా రూ.600 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు రాబట్టింది ఈ చిత్రం. ఇక 'జైలర్' విజయంతో చాలా ఖుషీగా ఉన్న సన్ పిక్చర్స్ యజమాని కళానిధి మారన్ రజనీకాంత్‌ను కలుసుకున్న విషయం తెలిసిందే. జైలర్ సినిమా సక్సెస్‌తో పాటు లాభాలు కూడా భారీగా రావడంతో అందులో నుంచి కొంత భాగాన్ని చెక్ రూపంలో రజనీకాంత్‌కు కళానిధి మారన్ అందజేశారు.. ఈ విషయాన్ని సన్ పిక్చర్స్ తన ట్విట్టర్ పేజీలో షేర్ చేసింది. అయితే ఈ చెక్ విలువ సుమారు రూ.100 కోట్లు ఉంటుందని సమాచారం. రజనీకాంత్కు ఇచ్చిన చెక్కు కవ్ప 'ది రియల్ రికార్డ్ మేకర్' అని రాసి ఉంది. ఇక ఇప్పటికే ఈ సినిమాకు రెమ్యునరేషన్‌గా రూ.110 కోట్లు మొదట రజనీకాంత్ తీసుకున్నారని సమాచారం. ఒకవేళ అదే నిజమైతే 'జైలర్' కోసం రజనీకాంత్ అందుకున్న మొత్తం పారితోషకం రూ. 210 కోట్లకు చేరుతుంది. మరోవైపు ఈ చెక్తో పాటు కళానిధి మారన్ రజనీకి కాస్ట్లీ కారును గిఫ్ట్గా ఇచ్చాడు. దాదాపు రూ.1.24 కోట్ల విలువచేసే బ్లాక్ కలర్ బిఎండబ్ల్యూ గీ7 సిరీస్ కారును కళానిధి మారన్ బహుమతిగా ఇచ్చాడు. తాజాగా దీనికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.